Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 54 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 20-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## అతిగా టిక్కెట్లు ఎందుకు అమ్మారు?: ఢిల్లీ హైకోర్టు



**ఢిల్లీ :** క్రితం వారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో సంభవించిన తొక్కిసలాట ఘటనపై కేంద్రాన్ని, భారతీయ రైల్వేలను ఢిల్లీ హైకోర్టు బుధవారం తీవ్ర స్థాయిలో తూర్పారబట్టింది. ఒక బోగీలో పట్టే ప్రయాణికుల సంఖ్యకు మించి టిక్కెట్ల అమ్మకాన్ని రైల్వేలు ఎందుకు కొనసాగించినట్లు అని ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ్, న్యాయమూర్తి తుషార్ రావ్ గెడెలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. కేంద్రం, రైల్వే శాఖ సమాధానం ఇవ్వాలని ఆగ్రహ స్వరంతో కోర్టు అడిగింది. అటువంటి దుర్ఘటనల నివారణకు, బోగీకి ప్రయాణికులను పరిమితం చేసే, నిబంధనను ఉల్లంఘించేవారికి ఆరు నెలల జైలు శిక్షను నిర్దేశిస్తున్న రైల్వేల చట్టంలోని సెక్షన్ అమలుకు చర్యలు కోరుతున్న పిల్‌పై

మిగతా 2లో

## సంగం నీళ్లు తాగడానికి అనుకూలమే : యోగి ఆదిత్యనాథ్



**న్యూఢిల్లీ :** ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద నది నీటిలో మల విసర్జనాల సంబంధ కోలీఫామ్ బ్యాక్టీరియా సాధారణ స్థాయి కంటే అత్యధికంగా ఉందని , స్నానం చేయడానికి తగిన ప్రమాణాలకు అనుగుణంగా నీరు లేదని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వెల్లడించింది. దీనిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఖండించారు. సంగమం వద్ద నది నీళ్లు తాగేందుకు అనుకూలంగా ఉన్నాయని వివరించారు. సనాతన ధర్మం, గంగామాత, భారత్ గురించి తప్పుడు ప్రచారం చేస్తే , 56 కోట్ల మంది విశ్వాసంతో ఆడుకున్నట్టే అని అన్నారు. యూపీ గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 56.25

మిగతా 2లో

## జనాభా పెరుగుదలలో ఢిల్లీని దాటేసిన

# హైదరాబాద్..



**హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరంలో జనాభా నానాటికీ పెరిగిపోతుంది. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని కూడా అధిగమించి ముందంజలో కొనసాగుతుంది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ -2024 ప్రకారం నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జన సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ విషయంలో దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ అధిగమించినట్లు గణాంకాలు తెల్పుతున్నాయి. ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మంది జనాభా నివసిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే హైదరాబాద్‌లో జనాభా గణనీయంగా పెరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత కలిగిన నగరం ఫిలిప్పీన్స్‌లోని మనీలా. మనీలాలో ఒక చదరపు కిలోమీటరుకి 43,079 మంది ప్రజలు నివసిస్తున్నారు. భారత్‌లో మాత్రం అధిక జనసాంద్రతలో ముందున్న నగరం ముంబై. ముంబై నగరం చదరపు కిలోమీటరుకు 28,508 మంది జనసాంద్రతతో అగ్రస్థానంలో ఉంది.

వేగవంతమైన పట్టణీకరణ రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిది. ఇదే ప్రముఖ నగరాల్లో జనాభా విపరీతంగా పెరడానికి ప్రధాన కారణం. హైదరాబాద్ నగరం నానాటికీ వృద్ధి పథంలో పరుగులు తీస్తున్నప్పటికీ పెరుగుతున్న జనాభా.. మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, గృహనిర్మాణంపై పరిమితికి మించి ఒత్తిడిని కలిగిస్తుందని పట్టణ ప్రణాళికదారులు అంటున్నారు. హైదరాబాద్ నగరానికి ఎక్కువ మంది ఉపాధి నిమిత్తం తరలివస్తుండటం, వనరుల డిమాండ్ ఈ రెండూ మునుముందు రోజుల్లో పెను సవాళ్లను తీసుకురానుంది. హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగం, దాని సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కారణంగా పలువురు నిపుణులు, విద్యార్థులు, వ్యవస్థాపకులను అమితంగా ఆకర్షిస్తుందని నిపుణులు అంటున్నారు. హైదరాబాద్ జనాభా సాంద్రత పెరుగుతున్నప్పటికీ, తెలంగాణ మొత్తం మార్పును ఎదుర్కొంటోంది. అయితే 2011 - 2031 మధ్య జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా 0.23 శాతం పాయింట్లు తగ్గుతుందని అంచనా. 2031 నాటికి తెలంగాణలో జనాభా తగ్గుదల గణనీయంగా తలెత్తే అవకాశం ఉంది. 39 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న యువ జనాభా తగ్గిపోతుంది. 40 ఏళ్లు ముఖ్యంగా 80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో మాత్రం గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. ఇది రాబోయే దశాబ్దాలలో రాష్ట్రం ఎదుర్కొనే యువ జనాభాకు

మిగతా 2లో



- ఆ ముప్పు తప్పదిక! కారణం ఇదే..
- హైదరాబాద్ మహా నగరంలో జనాభా నానాటికీ పెరిగిపోతుంది
- జనాభా పెరుగుదలలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని ఢిల్లీని ఎప్పుడో దాటేసింది. ఢిల్లీ చదరపు కిలోమీటరుకు 11,313 మంది జనాభా నివసిస్తుంటే...
- హైదరాబాద్‌లో మాత్రం చదరపు కిలోమీటరుకు 18,161 మంది నివసిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే హైదరాబాద్‌లో జనాభా గణనీయంగా పెరుగుతున్నట్లు తెలుస్తుంది..



## మోడీ ఏదో చెప్పబోయారు.. నేను టారిఫ్‌లు తప్పవన్నా

**- ట్రంప్**

**వాషింగ్టన్ :** టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, తాను మోడీతో వెల్లడించినట్టు ట్రంప్ పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య ఇటీవల జరిగిన మీటింగ్‌లో టారిఫ్‌ల గురించి ఆసక్తికర చర్చ నడిచింది. ఈ విషయాన్ని స్వయంగా , ట్రంప్ బుధవారం వెల్లడించారు. బిలియనీర్ మిత్రుడు ఎలాన్ మస్క్‌తో కలిసి ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ " మనం ఇక్కడ ఏం చేయబోతున్నాం. పరస్పరం పన్నులు విధించుకోబోతున్నామని నేను ఇటీవల ప్రధానికి (మోడీకి ) చెప్పాను. మీరెంత ఛార్జి చేస్తే నేనూ అంతే విధిస్తా.ఇంతలో ఆయన (మోడీ) ఏదో చెప్పబోయారు. వద్దు..వద్దు.. నేను దానిని ఇష్టపడను. మీరు ఎంత ఛార్జి చేస్తే, నేను అంతే విధిస్తాను " అని స్పష్టంగా చెప్పాను. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే వాటిపై అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఉంది. ముఖ్యంగా ఆటోమొబైల్ రంగంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై దాదాపు 100 శాతం సుంకాలను విధిస్తుంది. తాజాగా సమావేశంలో ట్రంప్ పక్కనే కూర్చున్న మస్క్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. " అవును . ఆటో దిగుమతులపై 100 శాతం పన్ను విధిస్తుంది " అని ట్రంప్ వ్యాఖ్యలను సమర్థించారు.దీనికి మరోసారి ట్రంప్ స్పందిసూ.. " అవి చాలా చిన్నవి.

మిగతా 2లో



## ఎన్నికల ఫలితాలకు మీరే జవాబుదారీ

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున సంస్థాగతంగా మార్పులు చేర్పులు చేసిన కొన్ని రోజుల తరువాత పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం పార్టీ అగ్రశ్రేణి కార్యనిర్వాహకవర్గ సభ్యులతో కరాఖండీగా మాట్లాడారు. తమ ఆధ్వర్యంలోని రాష్ట్రాల్లో భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో వచ్చే ఫలితాలకు వారిని జవాబుదారీ చేయనున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. సైద్ధాంతికంగా బలహీనులైన ఫిరాయింపుదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారిని ఖర్గే కోరారు. క్రితంవారం నియుక్తులైన వారితో సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జ్‌లను ఉద్దేశించి ఢిల్లీ ఇందిరా భవన్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఖర్గే ప్రసంగిస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతానికి నిబద్ధులైనవారిని, ప్రతికూల పరిస్థితుల్లోనూ తమకు దన్నుగా నిలబడేవారిని ప్రోత్సహించడం ప్రధానమని ఉద్ఘాటించారు. సంస్థాగతంగా

మిగతా 2లో

## కెసిఆర్ పగటికలలు కంటున్నారు : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్:** అధికారంలోకి వస్తామని కెసిఆర్ పగటికలలు కంటున్నారని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ ప్రకనటలో ఆరోపించారు. కెసిఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ అని, 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుందని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కెసిఆర్‌కు, ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు

మిగతా 2లో

## ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...



2లో


- మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం
- ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం
- నూతన సీఎం ఎవరంటూ కొనసాగిన ఉత్కంఠ
- నేటి సాయంత్రం ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం
- రేఖా గుప్తా సీఎంగా ఏకగ్రీవ నిర్ణయం
- డిప్యూటీ సీఎంగా పర్వేశ్ వర్మ... స్పీకర్ గా విజయేంద్ర గుప్తా!

## ప్రచండ వేగంతో భూమి వైపు దూసుకువస్తున్న గ్రహశకలం



2

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట



2

## ముడా కేసులో సిద్ధరామయ్య దంపతులకు ఊరట



2లో

# జనాభా పెరుగుదలలో ఢిల్లీని దాటేసిన హైదరాబాద్..

తగ్గుదలకు సంకేతంగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.5 కోట్లు. ఇది 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక ప్రాంతాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జన సాంద్రత ఉంది. హైదరాబాద్ జనసాంద్రతతో నిండి ఉన్నప్పటికీ రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల జనసాంద్రత పరంగా ఎంతో వెనుకబడి ఉన్నాయి. చదరపు కిలోమీటర్‌కు సుమారు 300 మంది సాంద్రత కలిగిన 10 రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉంది. జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్న బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చాలా వెనుక బడి ఉంది. 2031 నాటికి రాష్ట్ర జనాబా 3.92 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇది జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా స్వల్ప తగ్గుదలను సూచిస్తుంది. ముఖ్యంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న జనాభాలో అత్యంత తగ్గుదల ఉంటుంది. 2021 - 2031 మధ్య 25 శాతం తగ్గుదల ఉంటుందని అంచనా. అదే సమయంలో 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 60 శాతానికిపైగా పెరుగుతుందని అంచనా.

జనాభా డైనమిక్స్‌లో ఈ మార్పులు ముఖ్యంగా నిధులు, గ్రాంట్ల విషయానికి వస్తే గణనీయమైన ఆర్థిక, రాజకీయ పరిణామాలకు దారి తీస్తుంది. యువ జనాభా తగ్గుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు యువత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించే వివిధ వనరులను కోల్పోయే అవకాశం ఉందని రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కుల సర్వేలో రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా నమోదైంది. దాదాపు 16 లక్షల మంది ఈ సర్వేలో పాల్గొనలేదు. తెలంగాణ జనాభా వస్తున్న ఆ మార్పులు యువత, వృద్ధుల జనాభా అవసరాలను తీర్చడంతో పాటు, వృద్ధి, స్థిరత్వాన్ని సమతుల్యం చేసే సవాళ్లను మునుముందు ఎదుర్కొంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# అతిగా టిక్కెట్లు ఎందుకు అమ్మారు?:ఢిల్లీ హైకోర్టు

కోర్టు విచారణ జరుపుతోంది. సదరు సెక్షన్ 147 రూ. 1000 జరిమానాను కూడా నిర్దేశిస్తోంది.' 'బోగీల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే, అనధికారంగా బోగీల్లోకి ప్రవేశించే వ్యక్తులకు జరిమానా విధించే ప్రస్తుత చట్టాల అమలుకు మీరు ఏ చర్యలు తీసుకుంటారో చూపండి' అని కోర్టు ఆవేశపూరిత స్వరంతో అడిగింది.'(రైల్వేల చట్టం) సంబంధిత సెక్షన్లను పరిశీలించిన మీదట & ప్రతి రైల్వే పాలనయంత్రాంగం ప్రయాణికుల కచ్చిత సంఖ్యను తప్పనిసరిగా నిర్ధారించవలసి ఉంటుందని, ఆ సంఖ్యను బోగీ వెలుపల స్పష్టంగా ప్రదర్శించవలసి ఉంటుందని తెలుస్తోంది' అని కోర్టు పేర్కొన్నది. 'ఒక సాధారణ విషయాన్ని సకారాత్మక పద్ధతిలో, తుచ తప్పకుండా మీరు అనుసరించి ఉన్నట్లయితే ఈ పరిస్థితి (ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట) తప్పిపోయి ఉండేది' అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

'రద్దీ రోజుల్లో రైల్వేలు తగిన కారణంతో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులకు వసతి కల్పించవచ్చునని కోర్టు అంగీకరించింది. అయితే, గరిష్ఠ సీటింగ్ స్థాయిని పాటించడం 'అలక్ష్యం చేసినట్లుగా కనిపిస్తోంది' అని కోర్టు పేర్కొన్నది. 'బెర్త్ సంఖ్యను మించి టిక్కెట్లను ఎందుకు విక్రయించారు? అదే సమస్య' అని కోర్టు అన్నది.

కోర్టు ఆగ్రహాన్ని ఎదుర్కొన్న, రైల్వేల తరఫున హాజరవుతున్న సొలిసిటర్ జనరల తుషార్ మెహతా కోర్టు ఆదేశాలను అంగీకరించారు. రైల్వే బోర్డు ఈ పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తుందని ఆయన చెప్పారు. ఆ తరువాత కోర్టు మార్చి 26న తదుపరి విచారణ నిర్వహించనున్నట్లు తెలియజేసింది. క్రితం వారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాటలో దుర్మరణం చెందిన 18 మందిలో 11 మంది మహిళలు, ఐదుగురు పిల్లలు ఉన్నారు. తొక్కిసలాటకు అనేక కారణాలు ఉన్నాయి. కానీ, వాటిలో అత్యంత కీలకమైనది ఏమిటంటే రెండు గంటల్లో సుమారు 3000 టిక్కెట్లను స్టేషన్ అధికారులు విక్రయిస్తూనే ఉండడం అని అభిజ్ఞ వర్గాలు ఒక టివి చానెల్‌తో చెప్పాయి.

# ఎన్నికల ఫలితాలకు మీరే జవాబుదారీ

మరి కొన్ని మార్పులు జరగవచ్చునని కూడా ఖర్గే సూచించారు. ఇప్పటికే కొన్ని మార్పులు జరిగాయని, మరి కొన్ని జరగబోతున్నాయని ఆయన చెప్పారు. పునర్వవస్థీకృత సంస్థలో కొత్త ఆఫీస్‌బేరర్లను పార్టీ ఇటీవల తీసుకువచ్చింది. సమావేశానికి హాజరైన వారిలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ. సీనియర్ నేతలు ప్రియాంక గాంధీ వాద్రా, కెసి వేణుగోపాల్, జైరామ్ రమేష్, అందరు ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లు కూడా ఉన్నారు. 'వోటర్ల జాబితా తప్పులతడకల' గురించి కూడా ఖర్గే సమావేశంలో ప్రస్తావించారు.అది ఎన్నికల్లో పెద్ద ఎత్తున సంభవిస్తున్నదని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో దీని గురించి ఒక ప్రశ్న కూడా లేవనెత్తారని ఆయన గుర్తు చేశారు.'ఇటీవలి రోజుల్లో మన మద్దతుదారుల పేర్లను వోటర్ల జాబితాలో నుంచి తొలగించిన విషయం మీరంతా గ్రహించాలి. లేదా పేరు తొలగించి, పొరుగు బూత్ జాబితాలో చేరుస్తున్నారు. సరిగ్గా ఎన్నికలకు ముందు కొత్త పేర్లను బిజెపి చేరుస్తోంది. ఈ రిగ్గింగ్‌ను ఎటువంటి పరిస్థితుల్లోను ఆపాలి' అని ఖర్గే స్పష్టం చేశారు.సుప్రీం కోర్టు ఉత్తర్వు మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) ఎంపిక కమిటీలో ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) పేరును ఇంతకుముందు చేర్చారని, కానీ మోడీ ప్రభుత్వం కమిటీలో నుంచి సిజెఐని తొలగించిందని ఖర్గే ఆరోపించారు.ప్రభుత్వం తుదకు దేశ ప్రధాన న్యాయమూర్తి నిష్పాక్షికతను కూడా విశ్వసించడం లేదు. ఈ వ్యవహారం సుప్రీం కోర్టులో విచారణ జరగవలసి ఉన్నది కానీ ప్రభుత్వం దానికి ముందే కొత్త సిఇసి పేరును ప్రకటించింది. ప్రతిపక్ష నాయకుని కేవలం నిర్ధారణ కోసం ఉపయోగించుకుంటున్నప్పుడు అటువంటి ఎంపిక కమిటీ వల్ల ఏమి ప్రయోజనం అని రాహుల్‌జీ కూడా అన్నారు' అని ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత సమస్యలను కూడా ఖర్గే ప్రస్తావించారు.వాటి పరిష్కారంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. సంస్థను బలోపేతం చేయవలసిందిగా ఆఫీస్‌బేరర్లకు ఖర్గే విజప్తి చేశారు. 'రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి బూత్ స్థాయి వరకు సాధ్యమైనం త్వరగా సంస్థను బలేపేతంచేయవలసిన బాధ్యత మీది. ఈ పని కోసం మీరు స్వయంగా బూత్‌కు వెళ్లి, కష్టించి పని చేసి, కార్యకర్తలతో మాట్లాడవలసి ఉంటుంది. మన సంస్థాగత విభాగాలకు కూడా ప్రమేయం కల్పించవలసి ఉంటుంది. మనలో ఒక ముఖ్య భాగమైన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) గురించి మాట్లాడాలని అనుకుంటున్నా. సంస్థాగత నిర్మాణంలో వారిని కూడా భాగస్వాములను చేయాలి' అని ఖర్గే చెప్పారు. ఖర్గే సమావేశంలో తన తొలి పలుకుల్లో ఢిల్లీ మార్పు కోసం వోటు వేసిందని పేర్కొన్నారు.వనరుల కొరత ఉన్నప్పటికీ గట్టి పోటీ ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన కొనియాడారు. బిజెపి 26 ఏళ్లకు పైగా తరువాత ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన విషయం విదితమే. బిజెపి అసెంబ్లీలోని 70 సీట్లలోకి 48 సీట్లను గెలుచుకున్నది. ఆప్ 22 సీట్లు గెలుచుకోగా కాంగ్రెస్‌కు ఒక్కటీ దక్కలేదు. ఖర్గే ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, యుఎస్‌ఎ నుంచి తిప్పిపంపుతున్న భారతీయులకు అవమానాన్ని అడ్డుకోవడంలో ప్రధాని విఫలమైనట్లు విమర్శించారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతుందని ఖర్గే ప్రకటిస్తూ, పాదయాత్ర, చర్చలు కూడలి సమావేశాలు వంటివి నిర్వహించవచ్చునని సూచించారు.

# కెసిఆర్ పగటికలలు కంటున్నారు : మంత్రి పొంగులేటి

ప్రజలు గుర్తుకొస్తారన్నారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

**భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ప్రజలు...**

మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదన్నారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కెసిఆర్ హాజరుకాలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం ఆయన గైర్హాజరయ్యారన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కెసిఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదన్నారు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని, కానీ, కెసిఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కెసిఆర్ ముందు ఉంచుతామన్నారు.

**పదేళ్లలో కెసిఆర్ చేసిన అప్పులకు..** కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కెసిఆర్ తన భవిష్యత్, తన పార్టీ భవిష్యత్ గురించి ఆలోచిస్తే బాగుంటుందని మంత్రి పొంగులేటి సూచించారు. కెసిఆర్ భవిష్యత్‌పై గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పార్లమెంట్ తీర్పే భవిష్యత్‌లో ఉంటుందన్నారు. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తీల భారం పెట్టిపోయారని ఆయన ఆరోపించారు. పదేళ్లలో కెసిఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయన్న ఎప్పటికీ క్షమించదన్నారు. నువ్వు వద్దు, నీ పాలన వద్దు మహాప్రభో అని ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కెసిఆర్ వ్యవహారం ఉందని ఆయన తెలిపారు.

# ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...

**ఢిల్లీ :** ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు.

కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిష్ఠానం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం సృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. రేపు సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయి. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది.

దాంతో రేపటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది.ఢిల్లీలో ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. 48 మంది ఎమ్మెల్యేలు ఆమెను ఏకగ్రీవంగా బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీకి మరోసారి మహిళా సీఎం పగ్గాలు చేపట్టబోతున్నారు.

రేఖా గుప్తాకు ఢిల్లీ మేయర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా ఆమె రెండుస్తార్లు ఎన్నికయ్యారు.ఢిల్లీలో ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. 48 మంది ఎమ్మెల్యేలు ఆమెను ఏకగ్రీవంగా బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీకి మరోసారి మహిళా సీఎం పగ్గాలు చేపట్టబోతున్నారు. రేఖా గుప్తాకు ఢిల్లీ మేయర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. ఢిల్లీ యూనివర్సిటీ ప్రెసిడెంట్‌గా ఆమె రెండుస్తార్లు ఎన్నికయ్యారు. ఢిల్లీ పీతంపురా నుంచి కౌన్సిలర్‌గా, తర్వాత మేయర్‌గా పనిచేశారు.

భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో, ముఖ్యమంత్రి పదవికి రేఖ గుప్తా, డిప్యూటీ ముఖ్యమంత్రి పదవికి ప్రవేశ్ వర్మ పేరును ఖరారు చేశారు. అలాగే, విజేంద్ర గుప్తాను అసెంబ్లీ స్పీకర్‌గా నియమిస్తారు.

రేఖా గుప్తాకు గతంలో ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేసిన అనుభవం లేదు. కానీ రాజకీయంగా ఆమెకు సుదీర్ఘ అనుభవం ఉంది. విద్యార్థి నాయకురాలిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆమె.. పితంపుర, షాలీమార్ బాగ్ ప్రాంత ప్రజలకు సుపరచితురాలు. స్థానికంగా పార్కుల అభివృద్ధికి ఆమె ఎంతగానో కృషిచేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండేవారు. రేఖాగుప్తా కుటుంబానికి సంఘ్ నేపథ్యం ఉండటం ఆమెకు కలిసొచ్చింది. విద్యార్థి దశలో ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించిన ఆమె ఆ తర్వాత బీజేపీలో చేరారు.

పితంపుర కౌన్సిలర్‌గా, షాలీమార్ బాగ్-బి నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. స్థానిక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలు. ఢిల్లీ ప్రాంతంలో పార్టీ వాయిస్‌ను గట్టిగా వినిపించే నేతల్లో ఆమె ఒకరు. షాలీమార్ బాగ్ శాసనసభ నియోజకవర్గం నుంచి 2015, 2020 ఎన్నికల్లో బీజేపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి సమీప ప్రత్యర్థి ఆప్‌కు చెందిన బందనాకుమారి చేతిలో ఓటమి చెందారు.

2025లో అదే నియోజకవర్గం నుంచి బందనాకుమారిని 29వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. రేఖాగుప్తా బీజేపీలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు.

బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పదవులతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయడమే ఆమెను సీఎంగా బీజేపీ ఎంపిక చేయడానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు.

**రేఖా గుప్తా ఎవరు?**

రేఖ గుప్తా ఢిల్లీలోని షాలిమార్ బాగ్ అసెంబ్లీ స్థానం నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు.

50 ఏళ్ల రేఖ 1974లో హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అధికారి. రేఖ కుటుంబం 1976లో ఢిల్లీకి మారింది. అప్పటికి అతనికి రెండేళ్ల వయసు. దీని తరువాత, రేఖ ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య ఢిల్లీలో జరిగింది.

తన బాల్యంలోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విద్యార్థి విభాగం అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చేరారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు, ఆమె దౌలత్ రామ్ కళాశాలలో కార్యదర్శి ఎన్నికల్లో విజయం సాధించారు.

1995-96లో, ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. రేఖ తన చదువును వరకు పూర్తి చేసింది.

తన చదువు పూర్తయిన తర్వాత, రేఖ గుప్తా 2003-04లో బీజేపీ యువ మోర్చా ఢిల్లీ యూనిట్‌లో చేరి కార్యదర్శి పదవిని చేపట్టారు.

2004 నుండి 2006 వరకు ఆమె భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యదర్శిగా పనిచేశారు.

2007: ఉత్తర పితంపుర నుండి కౌన్సిలర్ ఎన్నికయ్యారు.

2007-09: ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీకి రెండు సంవత్సరాలు చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

2009: ఢిల్లీ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.

2010: బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా బాధ్యతను నిర్వహించారు.

రేఖా గుప్తా 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె షాలిమార్ బాగ్ స్థానం నుండి పోటీ చేశారు. 2015లో ఆమె ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన వందన కుమారి చేతిలో దాదాపు 11 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2020లో దాదాపు 3,400 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె వందన కుమారిని భారీ తేడాతో ఓడించారు.

కొత్త ముఖ్యమంత్రి, మంత్రివర్గ మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఫిబ్రవరి 20న ఢిల్లీలో జరుగుతుంది. ఢిల్లీలో డిప్యూటీ సిఎం ఫార్ములా కనిపించదు. ఢిల్లీలో ముఖ్యమంత్రితో పాటు 6 మంది మంత్రులు ప్రమాణం చేస్తారు. ఈ వేడుక మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది.

ఈ కార్యక్రమం రాంలీలా మైదానంలో నిర్వహిస్తారు. ఇందు కోసం ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఘనంగా చేయడానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

ఢిల్లీ కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథుల జాబితా వచ్చేసింది.

ఈ కార్యక్రమానికి బీజేపీ వివిధ రాష్ట్రాల్లోని తన ప్రభుత్వాలకు చెందిన మొత్తం 20 మంది ముఖ్యమంత్రులను ఆహ్వానించింది. వీరిలో ఉత్తరప్రదేశ్ నుండి నాగాలాండ్ వరకు ఉప ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు.

ఉత్తరప్రదేశ్ నుంచి కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రిజేష్ పాఠక్, మహారాష్ట్ర నుంచి ఏక్‌నాథ్ షిండే , అజిత్ పవార్, మధ్యప్రదేశ్ నుంచి రాజేంద్ర శుక్లా, జగదీష్ దేవరా, రాజస్థాన్ నుంచి దివ్య కుమారి, ప్రేమ్‌చంద్ బైర్వ, ఒడిశా నుంచి ప్రతిభా పరిదా, కనక్‌వర్ధన్ సింగ్, ఛత్తీస్‌గఢ్ నుంచి అరుణ్ సా, విజయ్ శర్మ, అరుణాచల్ ప్రదేశ్ నుంచి చౌనా మెయిన్, ఆంధ్రప్రదేశ్ నుంచి పవన్ కళ్యాణ్, బీహార్ నుంచి విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌదరి, ప్రెస్టోన్ టిన్సోంగ్, నార్టియాంగ్ నుంచి ఎమ్మెల్యే సంగియాన్‌భలాంగ్ ధార్, నాగాలాండ్ నుంచి టిఆర్ జెలియాంగ్, యంతుంగో పాటన్ రాంలీలా మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ కార్యక్రమంలో మూడు రకాల దశలు ఉంటాయి. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొంటారు. మరోవైపు ప్రత్యేక అతిథులు హాజరవుతారు. సంగీత కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు మూడవ వేదికపై ఉంటారు. ఈ కార్యక్రమంలో కైలాష్ ఖేర్ ప్రదర్శన ఇస్తారని చర్చ జరుగుతోంది.

# మోడీ ఏదో చెప్పబోయారు.. నేను టారిఫ్‌లు తప్పవన్నా : ట్రంప్

వాటిని మించిన సుంకాలు విధిస్తుంది. ఇతరులు కూడా అంతే. నేను 25 శాతం పన్నులు విధిస్తే , అబ్బో అంత భయంకరంగానా అని అంటారు. అందుకే నేను ఆ మాట ఇక అనను. వారెంత విధిస్తే , మనమూ అంతే ఛార్జి చేస్తాం. నాతో ఎవరూ వాదించలేరు.

అప్పుడే వారు సుంకాలు నిలిపేస్తారు " అని వివరించారు. పన్ను విషయంలో భారత్‌ను ట్రంప్ తప్పు పట్టడం ఇదే తొలిసారి కాదు. తన తొలివిడత పాలన సమయంలో కూడా ఇండియన్ టారిఫ్ కింగ్ అని వ్యాఖ్యానించేవారు. ఈ సందర్భంగా భారత్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెంచేందుకు అమెరికా డబ్బులు ఇవ్వడంపై కూడా ట్రంప్ స్పందించారు. న్యూఢిల్లీ వద్ద చాలా సొమ్ము ఉందన్నారు. ప్రపంచం లోనే అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న దేశాల్లో అది ఒకటిగా అభివర్ణించారు.

తనకు భారత ప్రజలు, ఆ దేశ ప్రధాని పట్ల చాలా గౌరవం ఉందన్నారు. కానీ వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా ? మరి మనదేశంలో ఓటర్ల పరిస్థితి ఎలా ఉందని ట్రంప్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా భారత్ అమెరికా వాణిజ్యాన్ని 2030 నాటికి 500 మిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో పాటు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుక సన్నాహాలు మొదలు పెట్టారు.

# సంగం నీళ్లు తాగడానికి అనుకూలమే : యోగి ఆదిత్యనాథ్

పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళాలో గత నెలలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది , ప్రయాగ్ రాజ్ వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించిన సంగతి తెలిసిందే. వీటిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహాకుంభ్ మృత్యుకుంభ్ అని విమర్శించారు. దీనిపై యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ " ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంపై రాజకీయాలు చేయడం ఎంతవరకు సముచితం . తొలిరోజు నుంచి మహాకుంభ్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఈ శతాబ్దంలో జరుగుతోన్న కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది. అందుకే తప్పుడు ప్రచారాలు పట్టించుకోకుండా ఈ ప్రపంచం, ఈ దేశం పాల్గొంటోంది " అని యోగి వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు భారీ ఊరట

**హైదరాబాద్:** ఫోన్ టాపింగ్ కేసు లో మాజీ మంత్రి హరీష్ రావు భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు హరీష్ రావును ఈ కేసులో అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఉత్తర్వుల ను జారీ చేసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు హరీష్ రావును అరెస్ట్ చేయవద్దని పంజాగుట్ట పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం విచారణను మార్చి 3కు వాయిదా వేస్తున్నట్లు హైకో ర్టు వెల్లడించింది. కాగా గతంలో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో కాంగ్రెస్ నేత జి.చక్రధర్‌గౌడ్ హరీష్ రావుపై ఫిర్యాదు చేశారు.

హరీష్ రావు తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను ఇంటెలి జెన్స్ విభాగం సహకారంతో ట్యాప్ చేశారని, దీని వెనుక బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న హరీష్‌రావు హస్తం ఉందని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశా రు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ఎ1గా హరీష్ రావు, ఎ2గా టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును పేర్కొన్నారు.

# ప్రచండ వేగంతో భూమి వైపు దూసుకువస్తున్న గ్రహశకలం

**హ్యూస్టన్ :** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు.

ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపుయ దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఒక వేళ ఆ గ్రహశకలం భూమిని ఢీకొనకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తరువాత పేలిపోయినా ప్రభావం భారీగానే ఉంటుందని వారు సూచించారు. హిరోషిమాపై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని వారు అంచనా వేశారు. గ్రహశకలం మార్గాన్ని పరిశీలించగా, అది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రియా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలలో ఏదో ఒక చోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలియజేశారు.

ఇక ఆ 2024 వైఆర్ 4 గ్రహశకలం భూమిని తాకు ముప్పు ప్రస్తుతానికి 2.8 శాతం ఉందని యూరో స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. ఆ గ్రహశకలం భూమిని తాకుతుందా లేదా గాలిలోనే పేలిపోతుందా అనే విషయమై స్పష్టత లేదని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అవసరమైతే గ్రహశకలాన్ని అడ్డుకుని మధ్యలోనే పేల్చివేసేందుకు తగిన సమయం ఉందనరి వారు చెప్పారు. 2022లో నాసా అభివృద్ధి చేసిన డిమాన్‌స్ట్రేటెడ్ ఆస్టరాయిడ్ డిఫ్లెక్షన్ టెక్నాలజీ (డార్ట్)తో ఆ గ్రహశకలాన్ని దారి మళ్లించవచ్చునని కూడా వారు సూచించారు.

# ముడా కేసులో సిద్ధరామయ్య దంపతులకు ఊరట

**బెంగళూరు :** ముడా స్థలం కేటాయింపు కేసు దర్యాప్తు చేస్తున్న లోకాయుక్త పోలీసులు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపైన, ఆయన భార్య పార్వతిపైన ఆరోపణలను సాక్షాధారాల లేమి కారణంగా రుజువు కాలేదని బుధవారం తెలియజేశారు. తాము తుది నివేదికను హైకోర్టుకు సమర్పించినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. 'కేసులో మొదటి నిందితుని నుంచి నాలుగవ నిందితుని వరకు వచ్చిన ఆరోపణలు సాక్షాధారాలు లేని కారణంగా రుజువు కాలేదు. తుది నివేదికను హైకోర్టుకు అందజేస్తున్నాం' అని లోకాయుక్త పోలీసులు ముడా కేసులో ఫిర్యాదీ, హక్కుల కార్యకర్త స్నేహమయి కృష్ణకు రాసిన లేఖలో తెలియజేశారు.

ఈ కేసులో సిద్ధరామయ్య, ఆయన భార్యతో పాటు ఆయన బావమరిది మల్లికార్జున స్వామి, స్థలం యజమాని దేవరాజు కూడా నిందితులుగా ఉన్నారు. 2016 నుంచి 2024 వరకు 50:50 నిష్పత్తిలో పరిహారం ప్లాట్లు అందజేసిందని మైసూరు పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ (ముడా)పై వచ్చిన ఆరోపణలపై మరింత దర్యాప్తు నిర్వహించనున్నట్లు, సిఆర్‌పిసి 173(8) సెక్షన్ కింద హైకోర్టుకు అదనంగా తుది నివేదిక సమర్పించనున్నట్లు లోకాయుక్త పోలీసులు వివరించారు.

ముడా స్థలం కేటాయింపు కేసులో ముడా 'కొనుగోలు చేసిన' సిద్ధరామయ్య భారతి భూమి ఉన్న ప్రదేశంతో పోలిస్తే అధిక ఆస్తి విలువ ఉన్న మైసూరులోని విలాస ప్రాంతంలో ఆమెకు పరిహార స్థలాలు కేటాయించినట్లు ఆరోపించడమైంది. పార్వతికి గల 3.16 ఎకరాల స్థలానికి బదులుగా 50:50 నిష్పత్తి పథకం కింద ఆమెకు ముడా ప్లాట్లు కేటాయించింది. ఆమె స్థలంలో ముడా ఒక రెసిడెన్షియల్ లే ఔట్‌ను అభివృద్ధి చేసింది.

ఆ వివాదాస్పద పథకం కింద రెసిడెన్షియల్ లే ఔట్‌ల ఏర్పాటుకు స్థలం యజమానుల నుంచి కొనుగోలు చేసిన అభివృద్ధి చేయని స్థలానికి బదులుగా వారికి 50 శాతం అభివృద్ధి చెందిన స్థలాన్ని ముడా కేటాయించింది. మైసూరు తాలూక కసబ హెబ్బి కసరె గ్రామంలో సర్వే నంబర్ 464లో ఆ 3.16 ఎకరాల స్థలంపై పార్వతికి చట్టబద్ధమైన టైటిల్ ఏదీ లేదని ఆరోపణ వచ్చింది. కాగా, లోకాయుక్త, ఇది ఈ కేసును దర్యాప్తు చేస్తున్నాయి.

# భద్రత వైఫల్యం తప్పిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్

**సత్యమేవజయతేతెలంగాణ**తెలంగాణ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో భద్రతా వైఫల్యంఅత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్లోకి టాస్క్ ఫోర్స్ పోలీసునంటూ 3 సార్లు వచ్చి వెళ్ళి, రూ. 2.82 లక్షలు కాజేసిన గుర్తు తెలియని వ్యక్తి ఇటీవల తెలంగాణ సెక్రటేరియట్ లోకి 4 సార్లు నకిలీ ఉద్యోగుల పేరిట గుర్తు తెలియని వ్యక్తులు రావడం ఘటనలు మరువక ముందే అత్యంత ప్రతిష్టాత్మకమైన, కట్టుదిట్టమైన భద్రత ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్లోకి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ అంటూ 3 సార్లు వచ్చి వెళ్ళిన దుండగుడు నిందితుడు ఐసీసీసీకి ఎదురుగా ఉన్న నిలోఫర్ కేఫ్ లో కూకట్ పల్లికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ జ్ఞానసాయి ప్రసాద్ అనే వ్యక్తిని కలిసి, తాను టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ హరిజన గోవర్ధన్ అని నమ్మించాడు హోటల్ వ్యాపారంలో లాభాలు ఉంటాయని చెప్పి జ్ఞానసాయి ప్రసాద్ దగ్గర రూ. 2.82 లక్షలు వసూలు చేశాడు.దుండగుడు తన ముందు పలుమార్లు ఐసీసీసీ నుండి బయటకు రావడంతో, అతను నిజంగానే టాస్క్ ఫోర్స్ అధికారి అని జ్ఞానసాయి ప్రసాద్ నమ్మి మోసపోయాడు. అసలు నిజం తెలిసాక బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు రేవంత్ రెడ్డితో పాటు అనేక మంది మంత్రులు కీలక సమావేశాలు ఏర్పాటు చేసుకునే ప్రాంగణంలోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించడం, భద్రతా వలయం నడుమ ఉండే ఐసీసీసీలోకి దుండగుడు వెళ్లడంపై భద్రతా వ్యవస్థకు అవమానం అని విమర్శలు వస్తున్నాయి.



## వివాహ వేడుకకు వేదిక కానున్న రాష్ట్రపతి భవన్




**సత్యమేవజయతేతెలంగాణ** రాష్ట్రపతి భవన్‌లో బుధవారం నాడు మ్రోగనున్న మంగళవాయిద్యాలు సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనం గుప్తా వివాహానికి వేదిక కానున్న రాష్ట్రపతి భవన్. బీహార్లోని సున్నితమైన నక్సల్స్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో.. నక్సల్స్‌ని అణచివేయడంలో కీలకపాత్ర పోషించిన పూనం గుప్తా.. ఆ తర్వాత ద్రౌపది ముర్ము గారి భద్రతా విభాగంలో చేరి నిరుపమానమైన సేవలు అందజేస్తున్నారు. ఆమె సేవలకు ముగ్ధురాలైన రాష్ట్రపతి ముర్ము ఆమె వివాహాన్ని దగ్గరుండి చేయాలని తలపెట్టారు. అందుకు రాష్ట్రపతి భవన్ ను వేదికగా వినియోగించుకోవడానికి అనుమతిచ్చారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడు కలు

### -: భారీ ర్యాలీ నిర్వహించిన యువకులు

**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి**




## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.



**సత్యమేవ జయతే/హత్నూర:**చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్, సిరిపురం, మాదారం,గుండ్ల మచునూర్, చింతల్ చెరువు, తదితర గ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్ రామాలయం నుండి దేవులపల్లి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలను గుర్తు చేశారు.తన రాజ్యంలోని మహిళలను, శత్రు రాజ్యా స్త్రీ లను తోబుట్టువుగా భావించి పసుపు,కుంకుమ,చీరలు అందించే వారని అలాంటి ధీరుడు భారత ఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిట్ల మహేష్, ధనంజయ గౌడ్, నాగ ప్రభు గౌడ్, కోలన్ రవి, హరిసుధన్, ప్రశాంత్, వినీత్, శేఖర్, వెంకటేష్, వివిధ గ్రామాల యువజన సంఘాల నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కార్యదర్శుల కృషి చేయాలి.-డి ఎల్ పి ఓ అనితా.





**సత్యమేవ జయతే/హత్నూర:**గ్రామాల అభివృద్ధికి కార్యదర్శుల కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా డి ఎల్ పి ఓ అనిత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గుండ్ల మాచునూర్ గ్రామ పంచాయితీ నర్సరీలను ఆమె సందర్శించారు. గ్రామ పంచాయతీ నర్సరీలపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. నర్సరీ వనంలో ప్రతిరోజు గడ్డిని తొలగించాలని, వేసవికాలం దృష్యా ఉదయం, సాయంత్రం మొక్కులకు నీరు పోయాలని ఆదేశించారు. అనంతరం హత్నూర రైతు వేదికలు ఏర్పాటు చేసిన కార్యదర్శులతో గ్రామాల శానిటేషన్ డ్రింకింగ్ వాటర్ పై సమావేశం వేసవి కాలం సమీపిస్తున్న వేళ గ్రామాలలో మంచినీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపిఓ యూసుఫ్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా వారి వీరగాథ

**సత్యమేవజయతే తెలంగాణ** శివాజీ జన్మతః నాయకత్వ లక్షణములు, ధైర్యసాహసాలు, దేశభక్తి, దైవభక్తి మెండుగాగల గొప్ప యోధుడు. శ్రీ సమర్థ రామదాసు వారి శిష్యుడు. సంస్కృత పండితులను ఆదరించి, సత్కరించిన ఉత్తమపరిపాలకుడు. శ్రీ చాణుక్యుని అర్థశాస్త్రము మరియు ధర్మశాస్త్రాల ఆధారముగా తన పరిపాలన కొనసాగించిన ధార్మిక ప్రభువు.

జననము, బాల్యము:

శివాజీ ఫిబ్రవరి 19, 1627 పూణేకు 60కి.మీ దూరంలో గల శివ్నేరి కోటలో జన్మించారు. స్థానిక మాత అయిన శివాయి అమ్మవారిని పుత్రుని కొరకు వేడుకొనగా జగదంబ అనుగ్రహ ప్రసాదంగా పుట్టిన బాలునికి అమ్మ పేరుమీదనే, శివాజీ అని పేరు పెట్టారు తల్లిదండ్రులు. తండ్రి బీజాపూర్ రాజ్యములో ఒక జాగిర్దార్. తల్లి పర్యవేక్షణలో పెరిగిన శివాజీకి పసిప్రాయంలోనే శ్రీరామాయణ, మహాభారత ఇత్యాది గాథలను బోధించి దైవభక్తికి మార్గము సుగమము చేసింది.

అంతేకాక దేశభక్తి, విదేశీ శక్తుల విరోధము, మరియు స్వాతంత్ర్య కాంక్ష నూరిపోసింది.రాజ్యప్రాప్తి కొరకు తండ్రి చేస్తున్న ప్రయత్నాలనుండి, శివాజీ, శాంతి సమయంలో జరిపే రాయబారములు, ఒప్పందములు, యుద్ధనీతి మొదలైన విషయములపై పట్టు సాధించాడు.

విజయపరంపర:

1644 లో శివాజీ, పూణే సంస్థానముపై పూర్తి పట్టు సాధించి, స్వతంత్ర యువరాజుగా తన నాయకత్వ లక్షణములను ప్రదర్శించారు.

పిన్నప్రాయంలోనే, మంచి యోధునిగా తయారై 16సంవత్సరాల వయస్సులోనే, బీజాపూర్ సామ్రాజ్యానికి చెందినా తోర్నాకోటను సాధించాడు.ఆదిల్ షా మరణానంతరం, ఔరంగజేబు గోల్కొండ మరియు బీజాపూర్ల పై దాడి చేయడం జరిగింది.శివాజీ గెరిల్లా యుక్తులతో బీజాపూర్ మరియు మొఘల్ రాజ్య భాగాలను కైవసం



చేసుకోవడం జరిగింది. తమిళనాడు మరియు కర్ణాటక ప్రాంతాలకు, తన రాజ్య విస్తారము గావించాడు. తన నమ్మకస్తుడయిన సేనాని తానాజీ మల్సూరే నేతృత్వములో, కొండన దుర్గము కొరకు మొఘలు సైన్యముతో యుద్ధం జరిగింది. ఈ యుద్ధాన్ని, మరాఠా స్వాతంత్ర్య సంగ్రామము అని పిలుస్తారు. ఈ యుద్ధములో విజయలక్ష్మి మరాఠా వీరులనే వరించింది. కానీ తానాజీ వీరమరణం పొందినందున, ఆ కోటకు సింహగడ్ అని నామకరణం చేశారు.

హిందూ సామ్రాజ్య స్థాపన

1674లో, శివాజీ రాయగడ్ కోటలో పట్టాభిషిక్తుడయి ఛత్రపతి శివాజీగా పిలువబడి, హిందూ సామ్రాజ్య స్థాపన చేయడం జరిగింది. శివాజీ, జన్మతః నాయకత్వ లక్షణములు, ధైర్య సాహసాలు, దేశభక్తి, దైవభక్తి మెండుగా గల గొప్ప యోధుడు.

శ్రీ సమర్థ రామదాసు వారి శిష్యుడు. సంస్కృత పండితులను ఆదరించి సత్కరించిన ఉత్తమ పరిపాలకుడు. శ్రీ చాణుక్యుని అర్థశాస్త్రము మరియు ధర్మశాస్త్రాల ఆధారంగా తన పరిపాలన కొనసాగించిన ధార్మిక ప్రభువు. గ్రామ పంచాయితీ వ్యవస్థను ఏర్పరచి, పన్నుల విధానములను సవరించి ప్రజల అభివృద్ధికి పాటుపడిన ఆదర్శ పాలకుడు.

తన సేనలో నావికాదళాన్ని ఏర్పరచి 200 యుద్ధ నౌకలను ఉపయోగించి సముద్ర మార్గము గుండా శత్రువులు చొరబడకుండా అరికట్టిన మహామేధావి శివాజీ మహారాజు. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ నేవీ'గా కీర్తించబడ్డాడు.

శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి, శ్రీ భవానీమాత అనుగ్రహము, వీర ఖడ్గము పొంది, దేశ రక్షణ గావించిన మహనీయుడు. స్త్రీల మాన ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా హరించే ముష్కరులకు ఎదురు నిలచి పోరాడిన వాడు. హిందూ ధర్మ పరిరక్షణాయజ్ఞములో ఒక సమిధ వలె తనను తాను అర్పించుకున్న ఆదర్శ భారతమాత ముద్దుబిడ్డ.

1680 ఏప్రిల్ 3వ తేదీన శివాజీ మహారాజ్ తనువు చాలించిన పిదప తన తనయుడు శంభాజీ, తదితరులు హిందూధర్మ పరిరక్షణా యజ్ఞాన్ని కొనసాగించి భారతమాత సేవలోనే, ఆనందం పొందారు. 'ఆనాడు శివాజీ మహారాజు జన్మించకపోతే, ఈనాడు హిందువులు మిగిలేవారా" అని పూజ్య పరమాచార్యులు ప్రశ్నించారు. అంటే మన ధర్మ పరిరక్షణలో శివాజీ పాత్రయొక్క గొప్పతనము అవగతమవుతుంది. ఇటువంటి మహనీయుల నుండి స్ఫూర్తి పొంది, ధర్మ పరిరక్షణకు కృషి చేయడం మనందరి కర్తవ్యమ్.

# మీరు పోలీసులా రాక్షసులా!

**సత్యమేవ జయతే – కోడంగల్**

కోడంగల్ : రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో 3 నెలల జీతం 9 వేలు అడిగినందుకు స్వీపర్ కొడుకును పోలీసులతో నడవలేని స్థాయిలో కొట్టించిన కాంగ్రెస్ నేత

ఆమె ఓ స్కూల్లో స్వీపర్.. నెల జీతం 3 వేలు.. 3 నెలల జీతం 9 వేల చెక్కు మీద సంతకం చేయకుండా నెల రోజులు తిప్పుకొని ఇదేం అన్యాయమని అడిగినందుకు పోలీసులతో కొట్టించిన కాంగ్రెస్ నాయకుడు రమేష్ రెడ్డి

కొడంగల్ నియోజకవర్గం కొత్తపల్లి మండలం అల్లీపూర్ ప్రాథమిక పాఠశాలలో భీమమ్మ అనే వృద్ధురాలు పదేండ్లుగా స్వీపర్ గా పనిచేస్తున్నది

భీమమ్మకు మూడు నెలలుగా జీతం ఇవ్వకుండా పెండింగ్ లో పెట్టారు.. నాలుగు నెలల క్రితం భీమమ్మ కోడలు చనిపోయింది

దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని, నెలకు రూ. 3000 జీతాన్ని కూడా ఇవ్వకుండా ఆపితే తాము ఎలా బ్రతకాలని భీమమ్మ కొడుకు ఎల్లయ్య పాఠశాల హెచ్ఎంకు ఫిర్యాదు చేశాడు

పాఠశాల హెచ్ఎం స్పందించి జీతం చెక్ రాసి, సంతకం చేయమని పాఠశాల చైర్ పర్సన్ వెంకటమ్మకు పంపగా ఆమె కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి చెప్పాడని తిరస్కరించింది

దీంతో ఎల్లయ్య తన తల్లికి ఇవ్వాల్సిన జీతం ఇవ్వకుండా ఎందుకు ఆపుతున్నారని పాఠశాల చైర్ పర్సన్ వెంకటమ్మ, కాంగ్రెస్ నేత



రమేష్ రెడ్డిని అడిగాడు

మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ రమేష్ రెడ్డి ఎస్ఐ విజయ్ కుమార్ కు చెప్పగా.. విజయ్ కుమార్ నిజానిజాలు తెలుసుకోకుండా ఎల్లయ్యను పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచక్షణారహితంగా కొట్టాడు

తాను ఏ తప్పూ చేయకపోయినా ఎస్ఐ విజయ్ కుమార్ విచక్షణారహితంగా కొట్టాడని.. ఎస్ఐ విజయ్ కుమార్ పై, కాంగ్రెస్ నేత రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఏడుస్తూ తన ఆవేదన తెలిపాడు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష గారు

**సత్యమేవ జయతే – పెద్దపల్లి** పెద్దపల్లి : ఈ రోజు ఎలిగేడు మండల కేంద్రం లో బి ఆర్ ఎస్ నాయకుడు కవ్వంపల్లి అనిల్ మరణించారు....విషయం తెలుసుకున్న పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష వారి కుటుంబాన్ని పరామర్శించిన కుటుంబ సభ్యులను ఓదార్చారు....మంచి వ్యక్తిత్వం గల అనిల్ మరణించడం బాధాకరం అన్నారు.... అనిల్ కుటుంబాన్ని అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు......ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ అధ్యక్షుడు బాయిని సతీష్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బాసంపల్లి వినోద్, వార్డ్ మెంబర్



కవ్వంపల్లి శ్రావణ్, కవంపల్లి నారాయణ,బొమ్మ ఓం ప్రకాష్, శిపెల్లి కొమురయ్య, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

సత్యమేవ జయతే



# చత్రపతి శివాజీ అందరికీ ఆదర్శప్రాయుడు

**ఘనంగా శివాజీ 395 వ జయంతి వేడుకలు**

**యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలి**

**కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్**

**సత్యమేవ జయతే వికారాబాద్ ప్రతినిధి** చత్రపతి శివాజీ అందరికీ ఆదర్శప్రాయుడని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్ అన్నారు. బుధవారం శివాజీ 395 వ జయంతి వేడుకలను వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్దింటి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడని, హిందూ మతం గురించి ఆలోచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. భారతదేశంలో ఎంతో మంది రాజులు పాలించిన శివాజీనే గొప్ప రాజు అని అంటారని అన్నారు. శివాజీ దేవీ భక్తుడని, తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడని అన్నారు. ఆయన ఆలయాలనే కాకుండా మసీదులను సహితం కట్టించిన మహనీయుడని అన్నారు. శివాజీ యుద్ధ వీరుడు అని, పరిపాలన దక్షుడని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. శివాజీ జయంతిని పురస్కరించుకొని గొట్టిముక్కల గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు పెద్దింటి నవీన్ కుమార్ స్వయంగా అన్నాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల గ్రామంలోని యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ కార్పొరేషన్ సహాయంతో వికారాబాద్ లో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం





**. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్.** వికారాబాద్ జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ సహాయంతో 105 మంది మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగింది స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు సర్టిఫికెట్ స్పీకర్ చేతుల చేతుల ఇచ్చారు . వికారాబాద్ ధర్మ విద్యాలయం పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వికారాబాద్ ఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్ వికారాబాద్ జిల్లా నాయకులు వికారాబాద్ డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్ వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ వార్డ్ మాజీ కౌన్సిలర్ మోముల రాజ్ కుమార్ రామచంద్ర రెడ్డి మురళీ మల్లేష్. శ్రీనివాస్ రవి తది తరులు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.

**రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.**

**కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి**

**ఆరెస్సెస్ వ్యూహ్యాలు విద్యలో అమలుకు చర్యలు.**

**బడ్జెట్లో నిధుల కోతకు.......**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**




**సత్యమేవ జయతే - సంగారెడ్డి** సంగారెడ్డి : ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుంది. %+ఞా%లో 0.5% మరియు విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్‌లో 2% తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన “100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య” మరియు “సమ్మిళిత వృద్ధి” అనే దాని వాగ్దానం విఫలమైంది. పి.ఎం.-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2% పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు యే మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్‌వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. - ఈరోజు విద్యార్థులలో భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పోషకాహార లోపం సమస్యల పట్ల నిర్లక్ష్యానికి ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి.ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ. 73,008 కోట్ల నుంచి రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాలలో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలిప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయి.2024లో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి కోసం 2024 బడ్జెట్‌లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ చొరవ కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించింది, అదే సమయంలో ప్రభుత్వ పథకాలు రూ. 355 కోట్ల నుండి 7.89% పడిపోయాయి. కానీ రూ 327 కోట్లు ప్రైవేట్ సంస్థలకు మూలధనం ఇస్తూ వారి మార్కెట్ అవసరాలకు కేటాయింపులు ఉన్నాయి. ఈ రంగంలో సామాజిక రంగం సమస్యలు పై పరిశోధనలకు అవకాశం లేదు. ఇదొక ప్రమాదకర ధోరణి. సామాజిక రంగాన్ని విస్మరించి శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణల పెరుగుతున్న ధోరణిని ఈ బడ్జెట్లో కనిపిస్తుంది.

ఉన్నత విద్య కోసం 2025-26 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ. 50077.95 కోట్లకు కేవలం 5% పెరుగుదలను చూపుతాయి, కానీ ఇది 5.22% ద్రవ్యోల్బణం రేటును లెక్కించినప్పుడు ఎటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1% కంటే తక్కువగా ఉంది.కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి.

బడ్జెట్‌లో 10 కోట్ల నుండి 50 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కానీ పెరిగినవి( ఐకెఎస్) “ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్” పేరుతో జ్ఞాన వేద విద్య పేరుతో తెలియని వేద విజ్ఞాన ఆవిష్కరణ పేరుతో తీవ్రమైన విద్యా వ్యయాలను తగ్గించడాన్ని మనం చూస్తున్నాము. ఐకెఎస్ పేరుతో దీనికి అధిక నిధులు కేటాయింపులు చేశారు.ఇలా ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈచర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ మరియు సంఘ్ సంస్కరణలు ,వక్రీకరించిన చరిత్ర యొక్క సంస్కృతీ సంస్కరణల వైపు. ప్రపంచ స్థాయి ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, “స్థూలమైన ప్రపంచ స్థాయి విద్యా మరియు పరిశోధన సౌకర్యాలను” ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 1800 కోట్లు నుండి రూ. 475.12 కోట్లు ఉన్నత విద్యలో చేరిన 43 మిలియన్లకు పైగా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఒక దేశాన్ని వక్రీకరించిన పురాతన కాలం నాటి దృక్పథంలో రూపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా లేదు. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఉండటం అసాధ్యమయ్యే స్థాయిలో భారతదేశం ఇప్పటివరకు సాధించిన విద్యావేత్తల మరియు పరిశోధనలలో పురోగతిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తుంది.ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాల కల్పన హామీ మూలధన వ్యయంలో 7% కోత విధించినది. ఇది బూటకానికి పరాకాష్ట. 2024-25లో 11.06 కోట్లు నుండి 10.27 కోట్లు వరకు. 2025-26లో. కేవలం ఐఐటీలు, ఐఐఎంలు మాత్రమే కాకుండా అన్ని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు నాసిరకంగా ఉన్న నేపథ్యంలో వాటి అభివృద్ధి కోసం చర్యలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. 2023-24తో పోలిస్తే యుజిసికి నిధుల కేటాయింపుహా 47% తక్కువగా ఉన్నందున, సెంట్రల్ యూనివర్శిటీలకు వచ్చే మొత్తం గ్రాంట్లలో 3% కంటే ఎక్కువ హెచ్ఇఎఫ్ఎ లోన్‌ల అసలు మరియు వడ్డీ కింద చెల్లించబడుతుంది. ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు మరియు ఐఐఎంలకు గ్రాంట్ల విషయంలో కూడా ఈ పరిస్థితి భిన్నంగా లేదు. సెంట్రల్ యూనివర్శిటీలకు 2024-25లో 372 కోట్ల నుండి 2025-26లో 462 కోట్లకు పెరిగిన హెచ్ఇఎఫ్ఎ లోన్‌ల వాటా ప్రభుత్వ నిధులతో కూడిన విశ్వవిద్యాలయాలలోకి ప్రైవేట్ మూలధనం యొక్క పెరుగుతున్న ప్రవాహాన్ని గుర్తించింది, ఈ సంస్థల స్వయంప్రతిపత్తికి రాజీ పడే ప్రమాదం ఉంది. దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈ రకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేథావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు.

ఎన్ ఇ.పి.తో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోంది, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదు.రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటుంది. ఈ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో పాల్గొన్నలని పిలుపు ఇస్తుంది...

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐజిల్లా అధ్యక్షులు టి రాజేష్ ఎర్రోళ్ల, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ,వాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు , విష్ణువర్ధన్, ఎస్ఎఫ్ఐనాయకులు మల్లేశం , దుర్గ ప్రసాద్, రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 108 సిబ్బంది



**సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంమండల గ్రామం పుల్కల్ వసి బోయిని నవీన్ కుమార్ హఠాత్ మరణం వల్ల 108 సిబ్బంది వారి కుటుంబానికి తీవ్ర ద్రిగ్భంతిని గురిచేసింది దీంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు అలాగే 108 మహబూబ్ నగర్ జిల్లా సిబ్బంది 108 10000=00 రూపాయలు మరియు రంగారెడ్డి జిల్లా నుంచి 5000=00రూపాయలు నవీన్ అంత్యక్రియలకు సహాయం చేయడం జరిగింది ఇందులో %ఖఅ-స్త్రుతీవవసఎ% జిల్లా 108 సిబ్బంది పాల్గొన్నారు

## శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన సాగర్ షెట్కార్



**సత్యమేవజయతే మనూర్** నారాయణేడ్ పరిసర గ్రామాల నుండి శివస్వాములు శ్రీశైల మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడానికి గత వారం రోజులుగా పాదయాత్రగా వెళుతున్న విషయాన్ని తెలుసుకున్న నారాయణఖేడ్ స్థానిక యువ నేత సాగర్ షెట్కార్ శ్రీశైలం సమీపంలోని ఉమా మహేశ్వర దేవస్థానం నందు శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాగర్ షెట్కార్ గారు మాట్లాడుతూ శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. శివానుగ్రహం వల్ల సకలజనులు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వారిని గురుస్వామి వెంకట్ రాంరెడ్డి గారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాలిపటేల్ శివకాంత్,సంగమేష్,సతీష్ స్వామి,శ్రీను పటేల్,శివస్వాములు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలు



**సత్యమేవజయతే మనూర్**మనూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాల వేసి నివ్వాలర్పించారు. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివనీ అన్నారు. తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అన్నారు. అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్ కుమార్......



**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ జిల్లా దారుర్ మండలం లోని ఎబ్బనూర్ గ్రామంలో ధారూర్ మండలం ఎబ్బనూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర స్పీకర్ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో దారుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ యువతకు స్ఫూర్తి: పోతుల మహిపాల్ రెడ్డి



**సత్య మేవ జయతే మనూర్** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని ఫుల్ కుర్తి గ్రామంలో పి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులు పి ఎస్ ఆర్ యువసేన అధ్యక్షులు పోతుల మహిపాల్ రెడ్డి పాల్గొని శివాజీ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ స్ఫూర్తి యువతకు ఆదర్శమని, ఆయన దేశానికి అందించిన సేవ వెలకట్టలేనిదన్నారు.

## బాలాపూర్ స్వేరో సర్కిల్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి వేడుకలు



**సత్యమేవ జయతే – రంగారెడ్డి** రంగారెడ్డి : బుదవారం రోజు సాయంత్రం రంగా రెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బాలాపూర్ స్వేరో సర్కిల్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి నిర్వహించడం జరిగింది. కమాండర్ మైలారం జగన్, స్వేరో సర్కిల్ విద్యార్థులకు శివాజీ గారి గురించి వివరిస్తూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిన పేరు ఇది. ఈ పేరు వింటే భారతావని పులకించి పోతుంది. మొఘలుల దాడుల నుంచి హిందూ మతాన్ని రక్షించిన ఘనత ఆ మరాఠ యోధుడి కి దక్కుతుంది. శత్రువుల స్త్రీ లను కూడా తల్లి లా భావించేవాడు. శివాజీ కీ తన తల్లి తాను పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలిగేటట్లు అనేక విద్యా బుద్ధులు నేర్పించింది. చిన్నప్పటి నుంచి అనేక కథలు చెప్పి వీర లక్షణాలు మొలకింప జేసింది. పరమత సహనం, స్త్రీ ల పట్ల అపారమైన గౌరవం తన తల్లి వద్ద నేర్చుకున్నారు. తన తల్లి బోధనలతో అన్ని రకాల శిక్షణ లో రాటు తేలాడు. అతి తక్కువ కాలంలో శివాజీ యుద్ధ తంత్రాల్లో నిశ్నాతు లయ్యారు. మరాఠ సామ్రాజ్య స్థాపనే లక్ష్యం గా యుద్ధం మొదలు పెట్టారని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మైలారం లలిత విద్యార్థులు పాల్గొన్నారు.
%ళ9:14ావీ, 2/19/2025ఠ% ం91 63097 61306: ఎండ్

## అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్.. రూ.11 లక్షల విలువగల సొత్తు స్వాధీనం



**సత్యమేవ జయతే – కరీంనగర్** కరీంనగర్ : తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ఘరానా దొంగ మిట్టపల్లి లక్ష్మణ్‌ను మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం మెటపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మణ్ అలియాస్ రవి అలియాస్ విజయ్(28) అను అతను నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాలో దొంగతనాలకు పాల్పడ్డాడు. వివిధ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఇప్పటి వరకు 40 కేసులు నమోదవగా పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడు.గత కొంతకాలంగా మెటపల్లి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసిన ఇళ్లలో వరుసగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో మల్లాపూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న అనుమానాస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. నిందితుడిని అరెస్టు చేసి రూ.11 లక్షల విలువగల 103 గ్రాముల బంగారం 125.3 గ్రాముల వెండి ఆభరణాలు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. దొంగను చాకచక్యంగా పట్టుకొని సొత్తును రికవరీ చేసిన మల్లాపూర్ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ రాములు అభినందించారు.

# ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగ సభ.. ప్రకటించిన కేసీఆర్









**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరబాద్ : ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలస వాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు.తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకువెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలసవాదుల బారినపడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు. అదే అధికారులు ఉన్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం రావడం లేదన్నారు.

– వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తాం.. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలు

తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరుగుతున్నది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు.
ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళ్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.

**– కేసీఆర్ అధ్యక్షతన ప్రారంభమైన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఆ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం తెలంగాణ భవన్‌లో ప్రారంభమైంది. అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణపై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారు. అలాగే, పార్టీ సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి పార్టీ నిర్మాణం, తదితర నిర్మాణాత్మక కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు.

## మంచిర్యాల పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ 195వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు

**- డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ**

**- మతసామరస్యాన్ని పెంపొందించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ స్ఫూర్తితో అంతరాలలేని సమాజంపై కృషి చేయాలి**

**- మతోన్మాదుల చెర నుండి ఈ దేశాన్ని రక్షించుకోవాలి**

**- రాజ్యాంగ రక్షణకై ప్రజలంతా ఉద్యమించాలి!**



**సత్యమేవ జయతే – మంచిర్యాల** మంచిర్యాల : మత సామరస్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ మహారాజ్ గారి ఆ మహారాజు గారి ఆశయాలు, లక్ష్యాల కోసమే పోరాడుదామని పిలుపునిచ్చారు ఛత్రపతి శివాజీ (395వ జయంతి) చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడిన నాడే శివాజీకి నిజమైన వారసులమవుతామని పిలుపునిచ్చారు
మహారాష్ట్రలో 16వ శతాబ్దంలో ఉన్న వైదిక, బ్రాహ్మణీయ ఆధిపత్య కులాలు మాత్రమే రాజ్యాన్ని పరిపాలించాలి, శూద్రులు రాజ్యానికి పరిపాలించడానికి వీలు లేదు అనే సంస్కృతిని ధిక్కరిస్తూ పిష్వాలకు వ్యతిరేకంగా మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన శూద్ర కులాల, ప్రజల ప్రతినిధి చత్రపతి శివాజీ అని వారు అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక ముందు సిద్ధించిన తర్వాత లికొంతమంది బ్రాహ్మణీయ భావజాలం కలిగిన రాజకీయ నాయకులు, పార్టీలు శివాజీని హిందూ ధర్మాన్ని, మతాన్ని ముస్లిం రాజుల నుంచి కాపాడిన వ్యక్తిగా ముస్లిం వ్యతిరేకిగా చరిత్రను వక్రీకరించారని ఆయన తెలిపారు.
చత్రపతి సైన్యంలో అన్ని మతాలకు అన్ని కులాలకు సమానమైన ప్రాధాన్యం ఇచ్చేవారని దానిని అందరూ గుర్తించాలని అన్నారు. అదేవిధంగా శివాజీ తన రాజ్యంలో రైతుల సంక్షేమం కోసం కార్మికుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ విధానాలను తీసుకువచ్చి దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర ఆయనకు ఉందని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత శివాజీని కొన్ని రాజకీయ పార్టీలు ప్రధానంగా బిజెపి ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ మత సంస్థలు ప్రజల ఓట్లు కొల్లగొట్టడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానిని ప్రజలు గమనించాలన్నారు. మహానుభావులు జ్యోతిరావు పూలే,డాక్టర్ అంబేద్కర్, గోవింద్ పన్సారే లాంటి మహనీయులు శివాజీ వాస్తవ చరిత్రను తీసుకువచ్చే ప్రయత్నం చేశారని గోవిందుపన్సరే శివాజీ చరిత్రను రాసినందుకు 2015 ఫిబ్రవరి 16 మతోన్మాద అల్లరి మూకలు కాల్పులు జరిపితే ఫిబ్రవరి 20వ తేదీన వారు చనిపోయారు చత్రపతి శివాజీ లక్ష్యాలు, శూద్ర కులాలకు రాజ్యాధికారం, రైతుల, కార్మికుల సంక్షేమం కోసమే ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి దేవీ పోచన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్ ప్రజాసంఘాల నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, బండారి సాయి, వెన్న మొండి, కీర్తి రాజు, మాడిశెట్టి సురేష్, రామగిరి రాజబాబు, మంతెన చంద్రకాంత్, తాజ్ ఖాన్, గజ్జల తిరుపతి, పొనగంటి యోసేపు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


# ట్రాక్టర్లతో పంటను నాశనం చేసిన అధికారులు.. కుప్పకూలిన రైతు

**సత్యమేవ జయతే - భోపాల్** భోపాల్ : చేతికి అందివచ్చిన పంటను అధికారులు నాశనం చేశారు. ట్రాక్టర్లతో చేనును ధ్వంసం చేశారు. రైతు, అతడి భార్య వేడుకున్నప్పటికీ అధికారులు వినిపించుకోలేదు. దీంతో కోతకు వచ్చిన పంట నాశనం కావడం చూసి తట్టుకోలేక ఆ రైతు కుప్పకూలిపోయాడు. మధ్యప్రదేశ్‌లోని విదిష జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సిరోంజ్‌లోని కేతన్ ఆనకట్ట ప్రాంతంలో సుమారు 20 ఎకరాల్లోని పంటను అధికారులు ధ్వంసం చేశారు. చేనులో ట్రాక్టర్ నడిపి కోత దశకు వచ్చిన పంటను నాశనం చేశారు. రైతు మూల్‌చంద్, అతడి భార్య ఎంత ప్రాధేయపడినా అధికారులు కనికరించలేదు. దీంతో పంట నాశనం కావడం చూసి షాక్‌తో రైతు మూల్‌చంద్ అక్కడ కుప్పకూలిపోయాడు. అధికారులు పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా, తమ చర్యను అధికారులు సమర్థించుకున్నారు. అది ప్రభుత్వ భూమి అని స్థానిక రెవెన్యూ అధికారి వికాస్ అగర్వాల్ తెలిపారు. ఆక్రమణ నుంచి ఆ భూమిని విడిపించేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.మరోవైపు గత ఏడాది అక్టోబర్‌లో ఆ భూమికి జరిమానా కూడా కట్టినట్లు రైతు మూల్‌చంద్ తెలిపాడు. దాని రశీదు కూడా తన వద్ద ఉందని చెప్పాడు. అయినప్పటికీ అధికారులు వినిపించుకోకుండా తన పంటను నాశనం చేశారని ఆ రైతు వాపోయాడు. ఈ నేపథ్యంలో రైతు పంటను ధ్వంసం చేసిన అధికారుల తీరుపై విమర్శలతోపాటు రాజకీయంగా ఇది దుమారం లేపింది.



# శ్రీశైల మల్లన్న క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





సత్యమేవ జయతే - శ్రీశైలం శ్రీశైలం : ప్రముఖ జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ప్రాంగణంలో యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు మొదలయ్యాయి. ఈవో శ్రీనివాసరావు దంపతులు, సంబంధిత అధికారులు, అర్చకులు, వేదపండితులు సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణంలోనికి స్వామివార్ల యాగప్రవేశం చేశారు. అనంతరం చతుర్వేదపారాయణలు, వేదస్వస్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత లోక క్షేమాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు. అనంతరం గణపతిపూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజలు నిర్వహించారు. కంకణధారణ, రుత్విగ్వరణం, అఖండదీపస్థాపన, వాస్తుహోమం, రుద్రకలశ స్థాపన, పంచావరణార్చన, జపానుష్ఠాలు జరిపించారు. సాయంత్రం బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించి.. సకల దేవతలకు ఆహ్వానం పలికారు. ఆలయప్రాంగణంలో ప్రధాన ధ్వజస్తంభం పతాకావిష్కరించారు. నూతన వస్త్రంపై పరమశివుడి వాహనమైన నందీశ్వరుడి చిత్రాన్ని తీర్చిదిద్ది.. ధ్వజస్తంభంపై ఆవిష్కరించారు. అంతకు ముందు నందిధ్వజపటాన్ని ఊరేగింపుగా ధ్వజస్తంభం వద్దకు తెచ్చి చండీశ్వరస్వామి ప్రత్యేక పూజలు చేసి.. భేరీపూజ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు. క్యూలైన్లలో బారులు తీరి మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. - పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు శ్రీకాళహస్తి దేవస్థానం తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ప్రధాన గోపురం వద్దకు శ్రీకాళహస్తి దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు గురుకుల్ చేరుకోగా.. వారికి శ్రీశైల ఆలయ ఈవో శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రవేశం చేసి.. మేళ తాళాల మధ్య స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని శ్రీకాళహస్తి దేవస్థానం కృష్ణారెడ్డి తెలిపారు.

# తగ్గేదేలే.. 90 వేలకు చేరువలో
# బంగారం ధర.. తెలుగు రాష్ట్రాల్లో రేట్లు ఎలా

పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి.. బంగారం 90వేలకు చేరువలో ఉండగా.. వెండి లక్ష మార్కు దాటి పరుగులు తీస్తోంది. అయితే.. మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిస్థితులు, పరిణామాల ప్రకారం..%పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి.. బంగారం 90వేలకు చేరువలో ఉండగా.. వెండి లక్ష మార్కు దాటి పరుగులు తీస్తోంది. అయితే.. మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిస్థితులు, పరిణామాల ప్రకారం.. ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే.. తాజాగా బంగారం ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. గురువారం (20 ఫిబ్రవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.80,360, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ.87,660 గా ఉంది. వెండి కిలో ధర రూ. 100,400 గా ఉంది. 10గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది.




దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.

బంగారం ధరలు..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,360, 24 క్యారెట్ల ధర రూ.87,660 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,360, 24 క్యారెట్ల ధర రూ.87,660 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,460, 24 క్యారెట్ల ధర రూ.87,810 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.80,360, 24 క్యారెట్ల ధర రూ.87,660 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.80,360, 24 క్యారెట్లు రూ.87,660 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.80,360, 24 క్యారెట్ల ధర రూ.87,660 గా ఉంది.

వెండి ధరలు..

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,07,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,07,900

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.1,00,400 లుగా ఉంది.

ముంబైలో రూ.1,00,400 గా ఉంది.

బెంగళూరులో రూ.1,00,400లుగా ఉంది.

చెన్నైలో రూ.1,07,900 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



# ఛత్రపతి శివాజీ సమహరాజ్ జయంతి శోభయాత్ర లో నరేన్ దేశ్ పాండే

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామం లో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి శోభయాత్ర లో పాల్గొన్నా %దీ.జీ..వీ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌ! శ్రీ! నరేన్ దేశ్ పాండే గారు మరియు గ్రామ ప్రజలు యూవకులు ఛత్రపతి యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాలుగోన్నారు

## ఈ బైక్ షోరూం ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ .




**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** బుధవారం రోజున వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సాకేత్ నగర్ లొ ఎలక్ట్రికల్ ఈ బైక్ షోరూంను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారం ముందుకు సాగాలని అన్నారు ఈ కార్య క్రమంలో వెంకట్ రెడ్డి చిన్న జగదీష్ తది తరులు పాల్గొన్నారు

## గడ్డం శైలజ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



సత్యమే జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ పట్టణ పరిధిలోని ధన్నారం లో డి ఏ ఆర్ క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన స్వర్గీయ గడ్డం శైలజ స్మారక టోర్నమెంట్ 2025 విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేశారు.ఈ కార్య క్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి డి సీఎం ఎస్ డైరక్టర్ కిషన్ నాయక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామా రామచంద్ర రెడ్డి మల్లేష్ క్రీడ కారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తన సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ పేరు మీద అభిమానం తో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసిన%శీ%దుకు ధన్య వాదాలు తెలిపాడు

## 23న లక్ష్మీ నారసింహా దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహోత్సవం



**సత్యమేవ జయతే - యదాద్రి** యాదాద్రి : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహాకుంభ సంప్రోక్షణ మహోత్సవాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం పనులు యాదాద్రిలో పూర్తి కావొచ్చాయి. యాదగిరిగుట్టశ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లో బుధవారం (19వ తేదీ) నుంచి 23 వరకు మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు జరగనున్నాయి. 23న సుదర్శన లక్ష్మీనరసింహ దివ్య విమాన స్వర్ణ గోపురం మహాకుంభాభిషేక ప్రతిష్టా మహోత్సవం జరుగుతుంది. ఈ రోజు ఉదయం 7.45 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం పూజలతో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హోమం జరుగుతుంది. ఐదు రోజుల పాటు వానమామలై మఠం పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్వికులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. కాగా 23వ తేదీ వరకు ఆలయంలో భక్తులచే జరిపే సుదర్శన నరసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం పనులు యాదాద్రిలో పూర్తి కావొచ్చాయి. ఈ సంప్రోక్షణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 23న ఉదయం 11.54 గంటలకు సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వానమామలై మఠం 31వ పీఠాధిపతి రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. కాగా గోపురానికి బంగారం తాపడం అమర్చే పనులు పూర్తి అయ్యాయి. తాపడం అమర్చే పనులకు మొత్తం 60 కిలోలకు పైగా బంగారాన్ని వినియోగించారు. సంప్రోక్షణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు హాజరుకానున్నారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ శోభ యాత్ర లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ .** వికారాబాద్ పట్టణంలో అలంపల్లి నుంవికారాబాద్ వరకు శోభ యాత్ర జరిగింది భారీగా యువకులు పాలుగొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రావడం సంతోషం అని అన్నారు వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రంగారాజ్ రాజు గౌడ్ నాయకులు పాల్గొన్నారు

## అయోధ్య రామమందిరంపై కుట్ర.. డ్రోన్‌ను కూల్చివేసిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం..



అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకెత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్లు ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది..అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకెత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్లు ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు.

రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు.ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి. రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.

## టన్నుల కొద్దీ బంగారం, కోట్లలో నిధి.. కట్ చేస్తే.. 400 ఏళ్ల పాటు వెంటాడిన శాపం

భారతదేశంలోని అత్యంత ధనవంతుడైన ఆ రాజు రాజభవనంలో 750 కిలోల బంగారం, వెండి శిల్పాలు, వజ్రాలు, ముత్యాలతో నిండిన అలంకరణలతో కూడిన సింహాసనం ఇప్పటికీ అందరినీ విస్మయానికి గురిచేస్తుంది. అలాంటి రాజవైభోగం కలిగిన ఆ రాజభవనానికి సంబంధించిన ఒక రహస్యం కూడా ఉంది. ఈ కుటుంబానికి ఒక రాణి శాపం ఉందని చెబుతారు. అది 400 సంవత్సరాలు ఆ కుటుంబాన్ని పట్టి పీడించిందని కూడా అంటారు.%రాజులు, మహారాజుల గురించి చర్చించుకున్న ప్రతి సందర్భంలో భారతదేశంలోని ఈ ప్యాలెస్ గురించి ఖచ్చితంగా మాట్లాడుకుంటారు. భారతదేశంలో రాచరికం ముగిసినప్పటికీ, రాజకుటుంబాల రాజ హోదా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. అది గ్వాలియర్ జై విలాస్ ప్యాలెస్ అయినా లేదా మైసూర్ అంబా విలాస్ ప్యాలెస్ అయినా. భారతదేశంలోని అత్యంత ధనవంతుడైన ఆ రాజు రాజభవనంలో 750 కిలోల బంగారం, వెండి శిల్పాలు, వజ్రాలు, ముత్యాలతో నిండిన అలంకరణలతో కూడిన సింహాసనం ఇప్పటికీ అందరినీ విస్మయానికి గురిచేస్తుంది. అలాంటి రాజవైభోగం కలిగిన ఆ రాజభవనానికి సంబంధించిన ఒక రహస్యం కూడా ఉంది. ఇది 400 సంవత్సరాలుగా ఈ రాజకుటుంబాన్ని అనుసరిస్తోంది. మైసూర్ ప్యాలెస్..వైభవం, దాని చరిత్ర ఏంటో తెలుసుకుందాం.. మైసూర్ ప్యాలెస్‌ను అంబా విలాస్ ప్యాలెస్ అని కూడా పిలుస్తారు. ఈ ప్యాలెస్ దేశంలో తాజ్ మహల్ తర్వాత అత్యధికంగా సందర్శించబడే రెండవ ప్రదేశం. మీరు ఈ రాజభవనాన్ని చూడటానికి వెళ్ళినప్పుడల్లా, ఖచ్చితంగా దాని సింహాసనాన్ని చూడండి. ఈ సింహాసనం 750 కిలోల బంగారంతో తయారు చేయబడింది. అది చాలా పొడవుగా, వెడల్పుగా ఉండటం వల్ల దానిపై కూర్చోవడానికి ఒక నిచ్చెనను ఏర్పాటు చేశారు. దీనిని 1897, 1912 సంవత్సరాల మధ్య మహారాజా కృష్ణరాజేంద్ర వడియార్ %×ం% నిర్మించారు. ఈ రాజభవనాన్ని నిర్మించడానికి 15 సంవత్సరాలు పట్టింది.మహారాజా కృష్ణరాజేంద్ర వడియార్ %×ం% భారతదేశంలో అత్యంత ధనవంతుడైన రాజు. రాజభవన నిర్మాణంలో డబ్బు నీళ్లలా ఖర్చు చేశారని అంటారు.. ఆ రాజభవన గోడలు బంగారంతో పూత పూయబడ్డాయి. చెక్కడాల నుండి గాజు గోపురం పైకప్పుల వరకు అణువణువు ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. దర్బార్ హాల్ అలంకరణలో బంగారు ఆకులను ఉపయోగించారు. పైకప్పుపై క్లిష్టమైన బంగారు శిల్పాలు ఉన్నాయి. అయితే, మైసూర్ ప్యాలెస్ గురించి చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు, ప్రస్తుత మైసూర్ ప్యాలెస్ నిర్మాణానికి ముందు, ఈ ప్యాలెస్ గంధపు చెక్కతో తయారు చేయబడిందని, కానీ, 1897 సంవత్సరంలో యువరాణి జయలక్ష్మి వివాహం సమయంలో గంధపు చెక్క ప్యాలెస్ అగ్నిప్రమాదం కారణంగా ధ్వంసమైందని చెబుతారు. ఆ తరువాతే ఈ అందమైన ప్యాలెస్ నిర్మించారని చరిత్ర చెబుతోంది.

దసరా పండుగ రోజు మైసూర్ ప్యాలెస్ అందం అనేక రెట్లు పెరుగుతుంది. లక్షలాది దీపాల కాంతి వల్ల ఆ రాజభవనం బంగారంలా ప్రకాశిస్తుంది. 21 తుపాకీల వందనం తర్వాత బంగారం, వెండితో అలంకరించబడిన ఏనుగుల కాన్వాయ్ మైసూర్ ప్యాలెస్ నుండి బయలుదేరుతుంది. దీన్ని చూడటానికి ప్రజలు దూర ప్రాంతాల నుండి వస్తారు. ఈ రాజభవనం లోపల 12 ఆలయాలు ఉన్నాయి. దసరా సందర్భంగా దేవత ప్రదక్షిణ కోసం బయటకు వచ్చే ప్రదేశం. బంగారం, వెండితో అలంకరించబడిన ఏనుగుల కాన్వాయ్‌కు నాయకత్వం వహిస్తున్న ఏనుగు వెనుక భాగంలో 750 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తయారు చేయబడిన అంబర్ (సింహాసనం) ఉంటుంది. దానిలో మాతా చాముండేశ్వరి విగ్రహం ఉంచి ఊరేగిస్తారు.హౌసింగ్.కామ్ ప్రకారం, 31,36,320 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న మైసూర్ ప్యాలెస్ విలువ దాదాపు రూ.3,136.32 కోట్లు. ఆ రాజభవనంలోని ఒక భాగాన్ని ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఇక్కడ మీరు టికెట్ కొనుక్కొని రాజులు, మహారాజుల వైభవాన్ని దగ్గరగా చూడవచ్చు. రాజభవనం లోపల రాజకుటుంబం కోసం నిర్మించిన ప్రైవేట్ గదులు చాలా గొప్పగా, ఆకర్షణీయంగా ఉన్నాయి.. ఈ రాజభవనాన్ని ప్రత్యేకంగా రాజులు, రాణులు నివసించడానికి రూపొందించారు. ప్రతి ఒక్కటి రాజ వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. మైసూర్ ప్యాలెస్ లోపల అనేక మందిరాలు, మండపాలు ఉన్నాయి. అక్కడ రాజ కార్యక్రమాలు, దర్బార్లు, వివాహ వేడుకలు జరిగాయి.మైసూర్‌కు చెందిన వడియార్ రాజవంశం భారతదేశంలో అత్యంత ధనిక రాజకుటుంబం. కానీ ఈ కుటుంబానికి ఒక రాణి శాపం ఉందని చెబుతారు. అది 400 సంవత్సరాలు ఆ కుటుంబాన్ని పట్టి పీడించిందని కూడా అంటారు. గత 400 సంవత్సరాలుగా తమను ఒక శాపం వెంటాడుతోందని, దాని కారణంగా తమ వంశంలో సంతానం పుట్టలేదని వడియార్ రాజకుటుంబం స్వయంగా నమ్ముతుంది.1612లో దక్షిణాదిలో అత్యంత శక్తివంతమైన విజయనగర సామ్రాజ్యం పతనం తర్వాత, వడియార్ రాజు విజయనగర సంపద మొత్తాన్ని దోచుకున్నాడని చెబుతారు. అప్పటి విజయనగర రాణి అలమేలమ్మ దగ్గర చాలా బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు ఉండేవట. వడియార్ రాణి వద్దకు ఒక దూతను పంపి, అన్ని ఆభరణాలను వడియార్ సామ్రాజ్యానికి అప్పగించమని కోరాడు. రాణి అలమేలమ్మ ఆభరణాలు ఇవ్వడానికి నిరాకరించినప్పుడు, వడియార్ రాజ సైన్యాన్ని పంపించి ఆమె నుండి బలవంతంగా నిధిని లాక్కున్నాడు. దీంతో బాధపడిన రాణి అలమేలమ్మ, వడియార్ రాజకుటుంబాన్ని శపించిందట.. మీరు నా ఇంటిని నాశనం చేసినట్లే, మీ వంశం కూడా పిల్లలు లేకుండా పోతుందని శాపం పెట్టిందని చెబుతారు.. శాపం ఇచ్చిన తర్వాత, రాణి అలమేలమ్మ కావేరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకుందట.శాపం నుండి తప్పించుకోవడానికి, మైసూర్ ప్యాలెస్ లోపల అలమేలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవతగా పూజించారు. కానీ శాపం నుండి విముక్తి లభించలేదు. వడియార్ రాజకుటుంబానికి చెందిన ఏకైక కుమారుడు చనిపోయాడు. ఆ తరువాత రాజ కుటుంబంలో కుమారుడు పుట్టలేదు. మైసూర్ 27వ రాజు యదువీర్, దుంగార్పూర్ యువరాణి త్రిషికా సింగ్‌ను 27 జూన్ 2016న వివాహం చేసుకున్నాడు.

# డేంజర్ బెల్స్.. ఎండిపోయిన వేలాది బోర్లు.. ఒక్కో వాటర్ ట్యాంకర్ రూ.6 వేలు..

సమ్మర్ రాకముందే బెంగళూరుకు గొంతెండిపోతోంది. దాహం దాహం అంటూ అల్లాడుతోంది. నీటి చుక్క కోసం బెంగ పెట్టుకుంది. వేల సంఖ్యలో బోర్లు ఎండిపోవడంతో.. ఇండియన్ సిలికాన్ సిటీ భోరుమంటోంది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు వాటర్ రేషన్ విధానాన్ని అమలు చేస్తోంది కర్నాటక సర్కార్.ఎండా కాలం రాక ముందే బెంగళూరు తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. వాటర్ ట్యాంకర్ రేటు రూ. 750 నుంచి 1200కి పెంచింది కర్నాటక సర్కార్. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ అయితే..రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. దూరం పెరిగితే రేటు భారం మరింత పెరిగిపోతోంది. ఇక నగరంలో తాగునీటి వాడకంపై ఆంక్షలు విధించారు. వాటిని ఉల్లంఘిస్తే పెనాల్టీ వేస్తున్నారు. ఆ తప్పును రిపీట్ చేస్తే%ౌ%డబుల్ పెనాల్టీలతో వాయిస్తున్నారు. చుక్క నీటిని కూడా ఒడిసి పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచిస్తోంది కర్నాటక సర్కార్.



వేసవి వచ్చేసరికి బెంగళూరులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటిని పొదుపు చేసే చర్యల్లో భాగంగా బెంగళూరు జలమండలి సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వాహనాలను శుభ్రం చేసేందుకు, గార్డెనింగ్ కోసం, రోడ్లు-భవన నిర్మాణ పనులకు తాగునీటిని వినియోగించినా%ౌ% సినిమా థియేటర్లు, మాల్స్‌లో ఇతర అవసరాలకు వాడినా జరిమానా తప్పదని ఉత్తర్వుల్లో హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి వాటర్ బోర్డ్ చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం జరిమానా విధిస్తారు. పదేపదే అదే తప్పు చేస్తే మరో రూ.5 వేలు అదనంగా జరిమానా పడుతుంది అని సిటీ వాటర్ బోర్డు స్పష్టం చేసింది.

మార్చి వస్తే%ౌ%మూర్ఛ పోయే రేంజ్‌లో ఎండలు దంచి కొడతాయి. ఇక మే, జూన్ నెలల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇప్పటికే బెంగళూరులో తాగు నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఇక గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాగేందుకు సరిపడా నీరు లేక సిలికాన్ సిటీ వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సర్కార్ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. తాగునీటిని వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది.

ఇక మంగళవారం నాడు బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఈమధ్య కాలంలో వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయినట్లు సిటీ వాటర్ బోర్డు తెలిపింది. రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని సూచించింది.

గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో%ౌ%నగర ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. అప్పట్లో నగరం రోజుకు 300 నుంచి 500 మిలియన్ లీటర్ల మంచినీటి కొరతను ఎదుర్కొంది. ఇదే అదునుగా చూసుకుని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ఓనర్లు దోపిడీకి పాల్పడ్డారు. ట్యాంకు నీటికి రూ.వేలల్లో ఛార్జ్ చేశారు. ఇప్పుడు మళ్లీ ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాబోయే వేసవిలో తీవ్ర తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని బెంగళూరు వాసులు, ఇప్పట్నించే బెంగ పెట్టుకుంటున్నారు.

# ఇది భారతదేశంలోని పురాతన రైల్వే స్టేషన్.. బ్రిటిష్ కాలంలో ప్రారంభం.. నేటికీ చెక్కుచెదరని అద్భుతం..!



భారతదేశంలో మొదటి రైలు 1853 ఏప్రిల్ 16న నడిచింది. కానీ, మన దేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్ ఏదో మీకు తెలుసా? ఇండియన్ రైల్వేల విస్తారమైన చరిత్ర అనేక ఆసక్తికర అంశాలు, అంతుచిక్కని మిస్టరీలను కలిగి ఉంటుంది. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. భారతదేశంలోని మొట్టమొదటి, పురాతన రైల్వే స్టేషన్ గురించిన తెలిస్తే ఆశ్చర్యపోతారు. భారతదేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్ నిర్మాణం 1878 సంవత్సరంలో ప్రారంభమైంది. దీని నిర్మాణానికి దాదాపు 9 సంవత్సరాలు పట్టింది.%ఇండియన్ రైల్వేలను భారతదేశ జీవనాడి అని పిలుస్తారు. ప్రతిరోజూ లక్షలాది మంది రైల్వే ద్వారా ప్రయాణిస్తారు. ఇది తక్కువ సమయంలో, తక్కువ డబ్బుతో ప్రజలను వారి గమ్యస్థానానికి తీసుకెళుతుంది. భారతదేశంలో మొదటి రైలు 1853 ఏప్రిల్ 16న నడిచింది. కానీ, మన దేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్ ఏదో మీకు తెలుసా? ఇండియన్ రైల్వేల విస్తారమైన చరిత్ర అనేక ఆసక్తికర అంశాలు, అంతుచిక్కని మిస్టరీలను కలిగి ఉంటుంది. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. భారతదేశంలోని మొట్టమొదటి, పురాతన రైల్వే స్టేషన్ గురించిన తెలిస్తే ఆశ్చర్యపోతారు.

భారతదేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్ నిర్మాణం 1878 సంవత్సరంలో ప్రారంభమైంది. దీని నిర్మాణానికి దాదాపు 9 సంవత్సరాలు పట్టింది. 1887 లో పూర్తయింది. బోరి బందర్ భారతదేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్. దీనిని ఇప్పుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ అని పిలుస్తున్నారు. బోరి బందర్ రైల్వే స్టేషన్ 1853 సంవత్సరంలో నిర్మించబడింది. అదే సంవత్సరం మన దేశంలో మొదటి రైలు 1853 సంవత్సరంలో బోరి బందర్ నుండి థానే వరకు నడిచింది. బ్రిటిష్ కాలంలో నడిచిన రైలు మొదటిసారిగా ఈ స్టేషన్‌లో ఆగింది.భారతదేశంలోని మొట్టమొదటి, పురాతన రైల్వే స్టేషన్ గురించిన తెలిస్తే ఆశ్చర్యపోతారు. రహస్యం అదే. 172 సంవత్సరాల క్రితం నిర్మించబడిన ఈ రైల్వే స్టేషన్ ఇప్పటికీ పరిపూర్ణ స్థితిలో ఉందని మరియు ప్రతిరోజూ డజన్ల కొద్దీ రైళ్లు మరియు వేలాది మంది ఇక్కడి నుండి ప్రయాణిస్తారని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. 1996 సంవత్సరంలో ఈ రైల్వే స్టేషన్ పేరును ఛత్రపతి శివాజీ రైల్వే స్టేషన్‌గా మార్చారు. మధ్యలో దీనికి విక్టోరియా టెర్మినస్ అని కూడా పేరు పెట్టారు. కానీ, 2017 సంవత్సరంలో దీనిని మళ్ళీ మార్చి ఛత్రపతి శివాజీ టెర్మినస్ అని పేరు పెట్టారు.ఈ రైల్వే స్టేషన్ పేరు ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో చేర్చబడిందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ప్రస్తుతం ఇది భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే రైల్వే స్టేషన్లలో ఒకటి. ఈ స్టేషన్ నుండి ప్రయాణించడానికి చాలా మంది వస్తారు. దీనిని చూడటానికి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు. చాలా మంది ఈ స్టేషన్ కి కేవలం ఫోటోలు తీసుకోవడానికే వస్తారు. ఈ రైల్వే స్టేషన్ నిర్మాణానికి అప్పట్లో రూ.6 లక్షలు ఖర్చు చేశారు. ఈ రైల్వే స్టేషన్ 171 సంవత్సరాల పురాతనమైనది కావచ్చు, కానీ నేటికీ ఈ స్టేషన్ నుండి రైళ్లు సజావుగా నడుస్తాయి.

ముంబైలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్ (%జూమీ%) దేశంలోని పురాతన రైల్వే స్టేషన్. మహారాష్ట్ర పేరు మీద ఛత్రపతి శివాజీకి కూడా ఒక ప్రత్యేకమైన రికార్డు ఉంది. తాజ్ మహల్ తర్వాత, ఈ భవనం భారతదేశంలో ఎక్కువ మంది ఫోటోలు దిగేందుకు ఉపయోగించుకుంటున్న అందమైన నిర్మాణం. ఈ భవనాన్ని ఆర్కిటెక్ట్ ఫ్రెడరిక్ స్టీవెన్స్ రూపొందించారు. ఆ సమయంలో, దాని నిర్మాణానికి రూ. 16 లక్షలు ఖర్చు చేశారు, ఆ తర్వాత దానిని అనేకసార్లు విస్తరించారు. ఈ స్టేషన్ నుండి దేశంలోని అన్ని ప్రాంతాలకు రైళ్లు నడుస్తాయి. భారతీయ రైల్వేలలోని పురాతన రైల్వే స్టేషన్ ఆవిరి యంత్రం నుండి వందే భారత్ వేగం వరకు ప్రతిదీ చూసింది. ఈ స్టేషన్ భారతదేశంలోని అతి పురాతన స్టేషన్.

# పవిత్ర నదికి పునరుజ్జీవం.. ఇక గరళ కాలుష్యం నుంచి యమునాకు విముక్తి..!

ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో ఒకటి యమునా నది శుద్ధి పనులు. ఢిల్లీలో తమ ప్రభుత్వం కొలువుదీరక ముందే ఈ హామీని నెరవేర్చే దిశగా పనులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని యమునా నది శుద్ధి పనులు ప్రారంభించారు.

పవిత్ర నదికి పునరుజ్జీవం.. ఇక గరళ కాలుష్యం నుంచి యమునాకు విముక్తి..!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (%దీజీ%) యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూ%) ఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. పైపెచ్చు నదిలో కాలుష్యం స్థాయిలు నానాటికీ పెరిగిపోయాయి. ఛఠ్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. చెప్పినట్టుగానే.. కొత్త ముఖ్యమంత్రి ఎవరన్నది తేల్చక ముందే ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు.

యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజియన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి సోమవారం (ఫిబ్రవరి 17న) మీడియాతో మాట్లాడుతూ.. 2027 డిసెంబర్ నాటికి యమునా నదిని పూర్తిగా శుభ్రం చేస్తామని చెప్పారు.

01. క్లీనింగ్ ఆపరేషన్:

ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి.

02. సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లు:

సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం "సీవరేజి



ట్రీట్మెంట్ ప్లాంట్లు" (%ూూ%)లు అవసరమవుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ప్లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

నదిని తీవ్రంగా కలుషితం చేస్తున్నవాటిలో పారిశ్రామిక వ్యర్థాలు ఒకటి. అవి ప్రాణాంతక రసాయన వ్యర్థాలతో కూడి ఉంటాయి. పారిశ్రామిక వ్యర్థాలను నేరుగా నదిలో కలపకుండా చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ అవి ఎక్కడా సరిగా అమలు కావడం లేదు. ఈ పరిస్థితుల్లో ఢిల్లీలో నదిలోకి నేరుగా కాలుష్య జలాలను విడుదల చేస్తున్న పరిశ్రమలను మూసేయించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

04. పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి కేంద్రాలు:

పారిశ్రామిక వాడల్లో అన్ని పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేసేందుకు "కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్" (%జజూూ%)లు ఉంటాయి. ఢిల్లీలోని పారిశ్రామిక వాడల్లో ఉన్న ఈ %జజూూ%లు నామమాత్రంగా పనిచేస్తున్నాయి. "ఆపరేషన్ క్లీన్ యమున"లో భాగంగా ప్రతి పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతనే నదిలోకి విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ శుద్ధి చేయడం సాధ్యపడని పరిశ్రమలను మూసేయడం లేదా ఢిల్లీ నుంచి మరో చోటకు తరలించడం వంటి ప్రత్యామ్నాయలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది.

ఇన్ని చేసినా నదిలో అక్కడక్కడా కలుషిత జలాలు వచ్చి కలుస్తూనే ఉంటాయి. అయితే స్వల్పమొత్తంలో కలిసే కాలుష్యం సహజ ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి. కానీ పెద్దమొత్తంలో కలుషిత జలాలు కలిసినప్పుడు పాల నురుగు మాదిరిగా నదిపై తేలియాడుతున్న దృశ్యాలు కనిపిస్తాయి. ఈ పరిస్థితి నుంచి విముక్తి కల్పించి.. పర్వదినాల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పరిశుభ్రమైన జలాలను అందించడం కోసం భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించాయి.నదులను దేవతలుగా కొలిచే దేశంలో%నదులను దేవతలుగా కొలిచే దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు.

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..
# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది. పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.


## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు. అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేందంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హోల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.



# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే.. మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

ఎడిటోరియల్

# మరిన్ని అయోధ్యలు!

వారణాసి, మథుర వివాదాలకు ఒక వైపు ఆజ్యం పోస్తున్న బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు, కొత్తగా ఉత్తరప్రదేశ్‌లో సంభాల్, రాజస్థాన్‌లో అజ్మీర్‌లకు తమ విచ్ఛిన్నకర చర్యలను విస్తరించాయి. సంభాల్‌లో 16వ శతాబ్దం మొఘలుల కాలం నాటి షాహీ జామా మసీదులో సర్వేను ముందుకు తెచ్చాయి. అయోధ్య మాదిరిగానే ఇక్కడ కూడా హిందువుల దేవాలయాన్ని కూల్చేసి మసీదు నిర్మించారని నానా యాగీకి దిగాయి. సర్వేపై స్థానిక జిల్లా కోర్టులో పిటిషన్ వేసి తక్షణ ఆదేశాలు తెచ్చారు. కోర్టు ఉత్తర్వులే తడవు యుపి ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు తొలి విడత మసీదులో సర్వేకు ఉపక్రమించినప్పుడే స్థానికుల నుంచి వ్యతిరేకత ఎదురైంది. రెండవ తడవ సర్వేకి ప్రభుత్వ, పోలీస్ పటాలాలతో చెప్పాపెట్టకుండా విరుచుకుపటంతో స్థానికుల్లో ఆందోళన అధికమై ప్రతిఘటనకు దిగగా నిర్దాక్షిణంగా తుపాకులకు పనిచెప్పి ఐదుగురిని పొట్టనబెట్టుకున్నారు. భాష్పవాయువు, లాఠీఛార్జీలు, బాధితులపైనే తప్పుడు కేసులు, మద్దతుగా నిలిచిన ప్రతిపక్ష ఎంపి, ఎంఎల్‌ఎల నిర్బంధాలు ఇంటర్నెట్ బంద్, పౌరుల కదలికలపై నిషేధాజ్ఞలతో యోగి సర్కారు అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింది. మసీదు నిర్వాహకులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా జనవరి 6 వరకు ఎలాంటి సర్వేలు చేపట్టవద్దని ఆదేశించింది. అంతేకాదు, యోగి ప్రభుత్వం, పోలీసులు, అధికారులు తటస్థంగా వ్యవహరించాలని గడ్డి పెట్టింది.దేశంలో కొద్దిపాటి లోకజ్ఞానం కలిగిన ప్రతి ఒక్కరికీ రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా ఎరుకే. దర్గా ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. జనులందరూ గౌరవిస్తారు. సూఫీల క్షేత్రాల్లో ప్రాశస్త్యమైనది. సదరు దర్గా 12వ మతగురువు ఖాజామొయినుద్దీన్ చిస్తీ వార్షిక ఉరుసు ఉత్సవానికి చాదర్‌ను పంపినట్లు ప్రధాని మోడీ ఇటీవల ప్రముఖంగా ప్రకటించుకున్నారు. ఆ దర్గాను హిందువుల దేవాలయాన్ని పడేసి కట్టారంటూ సర్వే కోసం కోర్టు నుంచి ఆర్డర్ సంపాదించాయి పరివార్ శక్తులు. దీనిపై మోడీ జోక్యం చేసుకొని సర్వేని ఆపించాలని డజను మంది మాజీ అధికారులు, దౌత్యవేత్తలు లేఖ రాసి రోజులు గడుస్తున్నా ప్రధాని నుంచి ఎలాంటి స్పందన లేదు. భక్తి ఉద్యమం, కరుణ, సామరస్యం లక్ష్యంగా పని చేసిన 12వ శతాబ్దం మతగురువు గుడి కూలగొట్టి దర్గా నిర్మించారనే హిందుత్వ శక్తుల వాదన పనిగట్టుకొని విద్వేషాలు రెచ్చగొట్టే పన్నాగమని మతాలకతీతంగా ప్రజలు సులభంగానే అర్థం చేసుకోగలరు. యోధ్య వివాదంపై సుప్రీం కోర్టు తుది తీర్పు వచ్చిన సందర్భంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పందిస్తూ అయోధ్య వంటివి దేశంలో ఇంకా చాలా ఉన్నాయని ప్రకటించారు. వారణాసిలో జ్ఞానవాపి, మథురలో షాహీ ఈద్గా, ప్రస్తుత సంభాల్, అజ్మీర్ ఆ కోవలోకే వస్తాయి. పురాతన మసీదుల్లో హిందు దేవాలయాల ఉనికిని కనుగొనేపనిలో సంఘ్ పరివారం పడింది. కింది స్థాయి కోర్టుల్లో పిటిషన్లు వేసి సర్వేలకు అనుమతులు తీసుకొని మత విద్వేష మంటలను ఎగదోస్తోంది. 1991లో తెచ్చిన ప్రార్థనా స్థలాల చట్టం, స్వాతంత్యం నుంచి అన్ని మత ప్రార్థనా స్థలాలపై యథాతథ స్థితి కొనసాగిస్తుంది. ఆ చట్టానికి విరుద్ధంగా కింది కోర్టులు సర్వేలని, మరొకటని ఇష్టానుసారం ఉత్తర్వులిస్తున్నాయి. ఇటువంటి ఉత్తర్వులు రాకుండా సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాల్సి ఉంది. కాగా 2022లో జ్ఞానవాపి కేసు విచారణ సందర్భంగా అప్పటి సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ 'మత పరమైన స్వభావాన్ని నిర్ధారించడం నిషేధించబడదు' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కందిరీగల తుట్టెను కదిపారు. ఈ వ్యాఖ్యలు మత ఉద్రిక్తతలు రగిల్చే ఎజెండాతో పని చేస్తున్న హిందుత్వ శక్తులకు ఉత్ప్రేరకంగా మారడం ఆందోళనకరం. పదేళ్ల మోడీ జమానాలో మన లౌకిక వారసత్వం, నాగరికతపై దాడి తీవ్రమైంది. చివరికి రాజ్యాంగానికే హాని తలపెట్టాయి. కేంద్రంలో మోడీ సర్కారు, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు అటువంటి విచ్ఛిన్నకర దాడులకు అండదండలందించడం అత్యంత ప్రమాదకరం.
ప్రజల మధ్య శాంతి సామరస్యం నెలకొనాలంటే, మైనార్టీలకు రక్షణ, భరోసా దక్కాలంటే విద్రోహ శక్తులను ఒంటరిపాటు చేయాలి. ప్రజల ఐక్యతతోనే సాధ్యం.

# 'భోపాల్' పాఠాలు నేర్చామా?







భారత పారిశ్రామిక చరిత్రలో మరచిపోలేని విషాద సంఘటనగా మిగిలిన భోపాల్ దుర్ఘటన నుండి పాఠాలు నేర్చుకున్నామా? యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యు నగరంగా, శవాల దిబ్బగా మారి 40 ఏళ్లు గడిచిపోయాయి. కానీ, ఇప్పటికీ దాని దుష్ప్రభావాలు వెంటాడుతున్న నేపథ్యంలో అటువంటి దారుణాలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామా? ఈ ప్రశ్నకు సమాధానం లేదనే! సరళీకరణ ఆర్థిక విధానాల నేపథ్యంలో ప్రజల ప్రాణాలకన్నా, పెట్టుబడిదారుల, కార్పొరేట్ల అడుగులకు మడుగులొత్తడమే పాలకులకు ప్రాధాన్యతగా మారింది. భోపాల్ స్థాయిలో కాకపోయినా అచ్చం అదేమాదిరిగా మన రాష్ట్రంలోనూ (విశాఖ) అటువంటి ప్రమాదమే చోటుచేసుకుంది. అదొక్కటే కాదు, ఆ తరువాత కూడా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయినా, పరిశ్రమల అభివృద్ధి కోసం నెత్తురు చిందించే కార్మికులు, వాటి ఏర్పాటు కోసం తమ సర్వస్వాన్ని త్యాగం చేసే ప్రజల ప్రయోజనాలను పాలకులు విస్మరిస్తూనే ఉన్నారు. భోపాల్ బాధిత ప్రజానీకం తమ సొంత పట్టణంలోనే కాందిశీకులుగా మారామని విలపిస్తున్నారు. ప్రభుత్వాల విధానాలు ఇలాగే కొనసాగితే మన రాష్ట్రంలోనూ అటువంటి దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. 1984 డిసెంబర్ 2వ తేదీ రాత్రి 'యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ' నుండి ఒక్కసారిగా వెలువడిన విష వాయువులు భోపాల్ నగరాన్ని చుట్టుముట్టాయి. ఒక్కసారిగా విష వాయువులు చుట్టుముట్టడంతో ఏం జరుగుతోందో అర్థంకాక, ఊపిరి ఆడక నిద్రలో ఉన్న వారు నిద్రలోనే ప్రాణాలు విడిచారు. విష వాయువుల బారి నుండి ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీసిన వారు రోడ్లపైనే తుది శ్వాస విడిచారు. తెల్లవారే సమయానికి ఎక్కడ చూసినా శవాల కుప్పలతో భోపాల్ మృత్యు నగరంగా మారింది. ఈ దుర్ఘటనలో 10,047 మంది ప్రాణాలు కోల్పోయారని, 5,74,000 మంది విషవాయువుల ప్రభావానికి గురయ్యారని ప్రభుత్వ అంచనా! మృతుల సంఖ్య 15 వేల పైనే ఉంటుందని వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు ప్రకటించాయి. రసాయన పారిశ్రామిక రంగంలో హిరోషిమా అణుబాంబు విస్ఫోటనంతో సమానమైనదిగా ఈ దారుణాన్ని నిపుణులు పోల్చారు. విష వాయువుల దుష్ప్రభావం ఇప్పటికీ వెంటాడుతోంది. ఈ విషాద సంఘటన జరిగిన ఇన్నేళ్ల తరువాత కూడా శిశువులు శారీరక, మానసిక వైకల్యంతో పుడుతూనే ఉన్నారు. భూగర్భ జలాలు విషతుల్యంగానే ఉన్నాయి. నష్టపరిహారం కోసం బాధిత కుటుంబాలు న్యాయస్థానాల చుట్టూ ఇంకా తిరుగుతూనే ఉన్నాయి. 2020 మే 7వ తేది! మన రాష్ట్రంలోని విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ విషం చిమ్మిన రోజది! ఫ్యాక్టరీ నుండి లీకైన విష వాయువుతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. పరుగు తీస్తూనే కొందరు ప్రాణాలు వదిలారు. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు తుది శ్వాస విడిచారు. 600 మంది ఆస్పత్రి పాలయ్యారు. కొందరు ఇప్పటికీ విషవాయువు ప్రభావాలను అనుభవిస్తూనే ఉన్నారు. దక్షిణ కొరియాకు చెందిన ఈ సంస్థ చిమ్మిన విషంతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోయాయి. ప్రాణాలరచేతిలో పెట్టుకుని ఐదు గ్రామాలకు చెందిన ప్రజలు ఇళ్లలోంచి రోడ్లపైకి పరుగులు తీశారు. విశాఖతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఆస్పత్రులన్నీ బాధితులతో నిండిపోయాయి. విషవాయువు లీక్ అయిన తరువాత కూడా ప్రమాదాన్ని సూచిస్తూ ఎటువంటి సైరన్ కానీ, అలారం కానీ మోగలేదు. స్థానికుల నుండి సమాచారం అందుకున్న పోలీసులు తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో సైరన్ మోగించినట్లు చెబుతున్నారు. రసాయన విష వాయువును నిద్రలోనే పీల్చిన ప్రజలు శ్వాస ఆడక ఇళ్లల్లోంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే వీరిలో అనేక మంది వీధుల్లోనూ, రోడ్లపైనా స్పృహ తప్పిపడిపోయారు. ఒళ్లంతా దురదలు, దద్దుర్లు, కళ్ల మంటలకు గురయ్యారు. ఇళ్లల్లో అపస్మారక స్థితిలో పడిపోయి జనం రాలేని స్థితిలో ఉండగా అనేక చోట్ల తలుపులు విరగ్గొట్టి మరీ ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు లోపలకు వెళ్లాల్సి వచ్చింది. దాదాపు 8 వేల మంది గ్రామాలను వదిలి వెళ్లారు. ఎల్‌జి పాలిమర్స్ ఘటన జరిగిన మూడు నెలల్లోనే హిందూస్తాన్ షిప్‌యార్డ్‌లో క్రేన్ పడి 11 మంది కార్మికులు మరణించారు. 2022 ఏప్రిల్‌లో ఏలూరు పోరస్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. ఈ ఏడాది జులై నెలలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడలోని అల్ట్రా టెక్ సిమెంట్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా 13 మంది ఆస్పత్రిపాలయ్యారు. అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీ టాగూర్ లాబొరేటరీలో కొద్దిరోజుల క్రితం రసాయన వాయువు లీక్ కావడంతో ఇద్దరు మృతి చెందారు. 2021 నుంచి 2023 జూన్ వరకు కేవలం అనకాపల్లి జిల్లాలోనే 27 పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయి. ఫార్మా కంపెనీల్లో జరిగిన ప్రమాదాలే 16 ఉన్నాయి. ఇతర పరిశ్రమల్లో 11 ప్రమాదాలు జరిగాయి. ఇలా చెప్పుకుంటూ పోతే వీటికి అంతే కనపడదు. ఎల్‌జి పాలిమర్స్ ఘటన జరిగిన తరువాతైనా ప్రభుత్వాలు స్పందిస్తాయని, కార్మికుల, ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకుంటాయని ఆశించడం సహజం! కానీ జరిగింది వేరు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నీరుగార్చి కోడ్‌లను తీసుకు వచ్చింది. చట్టాలను అమలు చేయాల్సిన కార్మిక శాఖ ఆ పనిలో లేదు. అధికారులు ఫ్యాక్టరీలను తనిఖీ చేయరాదన్న కేంద్ర సర్కారు ఉత్తర్వులతో వారు ఆ పని మరచిపోయి ఎన్నో ఏళ్లు అయ్యింది! కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తడమే లక్ష్యంగా పెట్టుకున్న గత వైసిపి ప్రభుత్వంకానీ, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం కానీ కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ పరవడానికి, నిబంధనలను మరింతగా సరళీకరించడానికే పోటీ పడుతున్నారు. ఫలితంగా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రమాదాలు పెరుగుతూనే ఉన్నాయి. సమీప ప్రాంతాల్లోని ప్రజల ప్రాణాలకు ముప్పుగానే మారుతున్నాయి. పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాల గల కారణాలపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. యాజమాన్యాలు సరైన భద్రతా చర్యలు తీసుకోక పోవడంతో పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు సంభవిస్తు న్నాయని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పరిశ్రమలకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం, యాజమాన్యాలు కార్మికులకు రక్షణ చర్యలు తీసుకుంటు న్నాయా? లేదా? అనే అంశాలను పరిశీలించడం లేదని చెబుతున్నారు. 2022లో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో రెండు నెలల వ్యవధిలోనే రెండు సార్లు విషవాయువులు లీకై 539 మంది కార్మికులు ఆస్పత్రి పాలయ్యారు. ఈ సంఘటన తరువాత కూడా ఆ సంస్థపై ప్రభుత్వం చెప్పుకోదగ్గ స్థాయిలో చర్యలు తీసుకోలేదు. పరిశ్రమల ఏర్పాటే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల 'ఈజ్ ఆఫ్ డూయింగ్'కు బదులుగా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'ను తమ ప్రభుత్వ విధానంగా ప్రకటించారు. ఈ మేరకు నూతన పారిశ్రామిక విధానాన్ని కూడా శాసనసభలో ప్రవేశపెట్టారు. ఆ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్రానికి 35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకు రావడమే లక్ష్యంగా ప్రకటించారు. దీనికోసం అన్ని రకాల ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సుదీర్ఘంగా సాగిన ఆయన ప్రసంగంలో ప్రైవేటు రంగంలోనే పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయడం, వాటిని ప్రపంచ స్థాయికి అభివృద్ధి చేయడం, లావాదేవీలను ప్రపంచ స్థాయిలో నిర్వహించడం, పెట్టుబడిదారులకు భూములు, నీరు, కరెంటు వంటివి ప్రభుత్వమే సమకూర్చడం, ఉత్పత్తుల ఎగుమతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాల గురించి సోదాహరణంగా వివరించారు. అయితే, ఎల్‌జి పాలిమర్స్ వంటి ఘటనల గురించి, ఆ ప్రమాదాలకు తక్షణమే బలిపశువులుగా మారే కార్మికుల గురించి. కార్మిక చట్టాల అమలు గురించి, వారి సంక్షేమం గురించి ఆయన నామమాత్రంగా కూడా మాట్లాడలేదు. పారిశ్రామిక ప్రమాదాల నియంత్రణ ఊసే లేకుండా ముఖ్యమంత్రి ప్రసంగం సాగింది. రాష్ట్రానికి విస్తారంగా ఉన్న తీర ప్రాంతాన్ని పరిశ్రమల మయంగా మారుస్తానని కూడా ఆయన చెప్పారు. ఆ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం నుండి తీర ప్రాంతాన్ని ఎలా రక్షిస్తారో ఆయన చెప్పలేదు. రానున్న రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రమంతా పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో ప్రైవేటు పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంకోసం భూ సేకరణ చట్టానికి బదులుగా, భూ సమీకరణ విధానం అమలు చేయాలని కూడా ఆయన చెప్పినట్లు వార్తలు వచ్చాయి. పరిశ్రమల ఏర్పాటు మంచిదే. కానీ పటిష్ట భద్రతా చర్యలు, కార్మిక చట్టాల అమలుతోనే అవి ఏర్పాటు కావాలి. లేని పక్షంలో కార్పొరేట్ లాభార్జనకు సామాన్యులు సమిధలుగా మారే ప్రమాదం ఉంది. భద్రతా చర్యలు, చట్టాల అమలు పట్ల ప్రభుత్వాలకు సరైన దృక్పథం ఉంటే కార్మికుల ఆందోళనలు అణచడమే లక్ష్యంగా ప్రత్యేక దళాలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనే రాదు. కానీ, అనకాపల్లి జిల్లా పోలీసులు దీనికోసమే స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్) టీమ్‌ను ఏర్పాటు చేయడం దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. ఈ టీమ్ సభ్యులు లాంగ్ రేంజ్, షార్ట్ రేంజ్ షెల్స్, స్మోక్ షెల్స్, గ్యాస్ గన్ ఫైర్ చేయడం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా భద్రతా చర్యలు ఏమాత్రం తీసుకోకుండా విష వాయువుల కర్మాగారాలను ఏర్పాటు చేస్తూ, వాటికి కార్మికులను, ప్రజలను బలిచేస్తూ, తాము మాత్రం ఎక్కడో సురక్షితంగా ఉంటూ, విలాసాలలో మునిగి తేలుతున్న కార్పొరేట్ యాజమాన్యాల కోసం ఇటువంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. నలభై ఏళ్ల తరువాత కూడా భోపాల్ ప్రజలను విషవాయువు దుర్ఘటన ప్రభావాలు వెంటాడుతున్నాయి. రోగ నిరోధక శక్తి గణనీయంగా తగ్గింది. కరోనా విజృంభించిన సమయంలో ఈ విషయం వెల్లడైంది. విషవాయువు ప్రత్యక్ష బాధితులతో పాటు వారి సంతానానిది కూడా ఇదే దుస్థితి. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి లీకైన విష వాయువు కారణంగా వేలాదిమంది శ్వాసకోశ వ్యాధులకు గురైన సంగతి తెలిసిందే. వీరందరికి రోగ నిరోధక శక్తి కూడా తగ్గడంతో వారి సంతానంపై కూడా దాని ప్రభావం పడినట్లు తేల్చారు. మరోవైపు 1984 గ్యాస్ లీకయినప్పటి నుండి యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో పెద్ద ఎత్తున పడి ఉన్న విష పదార్థాలను ఇప్పటికీ తొలగించలేదు. వీటిని తొలగించాలని ఈ ఏడాది ప్రారంభంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాలు జారీ చేసింది. కానీ, అమలు అంతంత మాత్రమే. ప్రాంగణంలోని మరో 23 చోట్ల ప్రధాన వ్యర్థాలను పూడ్చివేశారని, ప్లాంటుకు సమీపంలో ఉన్న ఒక చెరువులో కూడా వేల టన్నుల విష వ్యర్థాలను పూడ్చిపెట్టారని చెబుతున్నారు. వీటిని కూడా వెలికితీసి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్మూలించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ వ్యర్థాల ఉనికిని ప్రభుత్వం ఇంకా నిర్ధారించాల్సి వుంది. అంటే, ఈ సమస్య పరిష్కారం కావడానికి ఇంకా ఎన్ని తరాలు మారాలో, ఎందరు ప్రజలు నష్టపోవాలో ఊహించుకో వాల్సిందే! ఈ ఏడాది ప్రారంభంలో భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో పేరుకు పోయిన విషపూరిత రసాయనిక వ్యర్థాలను తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్‌జిటి ఆదేశాలు జారీ చేసింది. అయితే, అమలు అంతంత మాత్రమే! ఫలితంగా భూగర్భ జలాలు పెద్ద ఎత్తున కలుషితమయ్యాయి. ఈ నీటిని తాగిన వారు అనేక రోగాల బారిన పడుతున్నారు. విష వాయువు బారిన పడిన ఒక మహిళ అప్పటి నుండి ఇప్పటి వరకు (నలభై సంవత్సరాల కాలంలో) 150 కిలోల ఔషధాలు వాడినట్లు ఒక వార్తా సంస్థకు చెప్పారు. అటువంటి దుస్థితి మన రాష్ట్ర ప్రజలకు రాకూడని ఆశిద్దాం..!

# ఐఎస్‌టిఎస్ చార్జీలు, నష్టాల మినహాయింపుపై మోడి ప్రభుత్వ టోకరా




%అదాని విద్యుత్‌ను రాజస్థాన్ నుండి సెకి ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాన్ని, ధరను సమర్థించుకునేందుకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డిస్కాంలు, ఎపిఈఆర్‌సి చేసిన వాదనలలో రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు జరిగే సరఫరాకు పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలను (ఐఎస్‌టిఎస్) చెల్లించనవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందనేది ఒకటి. అదేవిధంగా, ఆ క్రమంలో వాటిల్లే ప్రసార నష్టాల నుండి కూడా మినహాయింపు ఇచ్చిందనేది మరో వాదన. అంటే, ప్రసార నష్టాలను తగ్గించకుండా రాష్ట్రానికి పూర్తిగా అదాని విద్యుత్ సరఫరా జరుగుతుందని దీని అర్థం. అందువల్ల అదాని విద్యుత్ కొనుగోలు లాభదాయకమని వాదించారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులతో పేర్కొన్న గడువులో నెలకొల్పే సౌర, పవన, మరికొన్ని ప్రాజెక్టులకు ఇలాంటి మినహాయింపులను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 25 ఏళ్ళ పాటు ఈ మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే, ఆ ఉత్తర్వులలో ఈ ప్రసార చార్జీలు, నష్టాలకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది స్పష్టం చేయలేదు. మోడి ప్రభుత్వం అలాంటి వ్యయాన్ని పిజిసిఐఎల్‌కు సర్దుబాటు చేయటం లేదు.
పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన చార్జీలను కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) నిర్ణయిస్తుంది. ఆ యా రాష్ట్రాలలోని డిస్కాంలు ఇతర రాష్ట్రాలలోని విద్యుత్ ప్రాజెక్టుల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌ను ప్రసారం చేసేందుకు అవసరమైన ప్రసార సామర్థ్యానికి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకుంటాయి. ఆ సామర్థ్యం మేరకే అవి సిఇఆర్‌సి నిర్ణయించిన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లిస్తాయి. అయితే, సిఇఆర్‌సి ఈ విధానాన్ని మార్చి, ఒక ప్రసార ప్రాజెక్టును నెలకొల్పిన ప్రాంతంలోని రాష్ట్రాల డిస్కాములు అవి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకున్న ప్రసార సామర్థ్యానికే గాకుండా, ఆ ప్రాంతంలోని ప్రసార ప్రాజెక్టు సామర్థ్యానికి అవసరమైన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లించాలని రెగ్యులేషన్ తెచ్చింది. గత సంవత్సరాలలో సంబంధిత డిస్కాం ఎక్చేంజిల ద్వారా, మార్కెట్‌లో కొనుగోలు చేసిన విద్యుత్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని ఐఎస్‌టిఎస్ చార్జీలను నిర్ణయించే జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్‌ఎ) రెగ్యులేషన్ జారీ చేసి, దాని ప్రకారం చార్జీలను నిర్ణయిస్తున్నది. అయితే, మోడి ప్రభుత్వం పైన పేర్కొన్న ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాల మినహాయింపులను ఎలా సర్దుబాటు చేయాలనే అంశాన్ని రెగ్యులేషన్‌లో, తన చార్జీల ఉత్తర్వులలో సిఇఆర్‌సి దాటవేసింది. వాటికయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ఎక్కడా పేర్కొనలేదు. సిఇఆర్‌సి అడ్డగోలు విధానాన్ని సవాలు చేస్తూ పలు రాష్ట్రాల డిస్కాంలు దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయపరమైన వివాదాలు నడుస్తున్నాయి.
మోడి ప్రభుత్వం, సిఇఆర్‌సి ఇలాంటి మోసపూరిత వైఖరులతో వ్యవహరించటం వల్ల, ప్రకటించిన ఐఎస్‌టిఎస్ చార్జీల, ప్రసార నష్టాల మినహాయింపుల ప్రయోజనాలు వినియోగదారులకు దక్కకుండా పోతున్నాయి. ఆ మినహాయింపులకయ్యే వ్యయం కూడా సిఇఆర్‌సి కనీసపాటి నిజాయితీ లేకుండా అనుసరిస్తున్న అడ్డగోలు విధానంతో విద్యుత్ వినియోగదారులపై పడుతున్నది. అంటే, మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు మిధ్యగా మారాయి. ఇలాంటి మినహాయింపులను ఇస్తున్నట్లు ప్రకటించిన మోడి ప్రభుత్వం అవి అమలు జరగకుండా చేసి వినియోగదారులకు ప్రయోజనం కల్పించినట్లు ప్రచారం చేసుకుంటూ టోకరా వేస్తున్నది. అదాని ప్రాజెక్టుల, అలాంటి ఇతర ప్రాజెక్టుల సౌర విద్యుత్ చార్జీలు ఇలాంటి మినహాయింపులతో చవకగా ఉంటాయని మభ్యపెట్టడానికి మోడి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నది. అదాని సౌర విద్యుత్ ప్రసారానికి ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాలకు యూనిట్‌కు కనీసం రూ.2.20 అవుతుందని కన్సల్టెంట్లు, ఇంజనీర్ల అంచనా. దాని ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత జులై తొమ్మిదిన రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై విడుదల చేసిన శ్వేత పత్రంలో సెకి ద్వారా కొనే సౌర విద్యుత్‌కు జిఎన్‌ఎ (ఐఎస్‌టిఎస్) చార్జీల నిమిత్తం ఏడాదికి రూ.3000-3500 కోట్ల మేరకు అదనపు భారం పడుతుందని అంచనా చూపారు. అంటే, 25 ఏళ్ళలో ఈ అదనపు భారం రూ.75,000-87,500 కోట్ల మేరకు ఉంటుంది. ఇదిగాక, అదాని సౌర విద్యుత్ కొనుగోలు వల్ల, అధిక రేటు, సెకి కమిషన్, థర్మల్ విద్యుత్ బ్యాకింగ్ డౌన్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, మార్కెట్లో విద్యుత్ కొనుగోలుకు అయ్యే అదనపు వ్యయం, రాష్ట్ర సరిహద్దు నుండి రాష్ట్రమంతటా ఆ విద్యుత్ సరఫరాకు అదనంగా అయ్యే ప్రసార, పంపిణీ నష్టాలు, తదితరాలను కలుపుకుంటే, 25 ఏళ్ళలో అదనపు భారం ఇంకా చాలా అధికంగా ఉంటుంది. మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు అమలు కావు గనకే చంద్రబాబు నాయుడు ఈ అదనపు భారాల అంచనాలను శ్వేత పత్రంలో చూపారు. అదాని సౌర విద్యుత్ కొనుగోలుకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని యూనిట్‌కు రూ.5కు పైగా భారం వినియోగదారులపై పడుతుంది. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ విధానంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిదారులకు అనేక రాయితీలను, మినహాయింపులను, ప్రోత్సాహకాలను ప్రకటించారు. అయితే, వాటికయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేశారు.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహెూన్నత భక్తులు%ొ% సమ తామూర్తి%ొ% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ొ%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్యునికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది.

కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు. ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు. ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు-

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ొ% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం.

దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శు భం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్ఛారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.


**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.

# రాశిఫలాలు




జ్యోతిషం అంటే నమ్మకం. మనకు అంతా మంచే జరగాలని కోరుకుంటాం. అందువల్ల ఈరోజు మన రాశి ఫలాలు ఎలా ఉన్నాయని చూసుకునే వారు చాలామంది ఉంటారు. అలాంటివారికోసం నేటి రాశి ఫలాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం..

**మేషం**

మిక్కిలి ధైర్య సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శతృబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**వృషభం**

శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. దూర బంధువులతో కలుస్తారు. తద్వారా లాభాలు ఉంటాయి. విదేశయాన ప్రయత్నాలు సంపూర్ణంగా నెరవేర్చుకుంటారు. ఆకస్మిక ధనలాభయోగం ఉంటుంది. అన్ని విషయాల్లో విజయాన్ని సాధిస్తారు.

**మిథునం**

ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబంలో ఆనందోత్సాహాలు లభిస్తాయి. బంధు, మిత్రులతో కలుస్తారు. సమాజంలో గౌరవం లభిస్తుంది. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు. ప్రతివిషయంలో అభివృద్ధి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు.

**కర్కాటకం**

మానసిక ఆనందం లభిస్తుంది. గతంలో వాయిదా వేయబడిన పనులు పూర్తవుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వృత్తిరీత్యా అభివృద్ధిని సాధిస్తారు. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. కొన్ని జఠిలమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**సింహం**

విదేశయాన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అనారోగ్య బాధలు అధికమవుతాయి. ఆకస్మిక ధననష్టం ఏర్పడే అవకాశం ఉంటుంది. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తవహించడం మంచిది. అనవసర వ్యయప్రయాసలు ఉంటాయి. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు.

**కన్య**

బంధు, మిత్రులతో కలుస్తారు. నూతన గృహనిర్మాణ ప్రయత్నం చేస్తారు. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. కుటుంబ సౌఖ్యం ఉంటుంది. శతృబాధలు దూరమవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. ఆరోగ్యం బాగుంటుంది.

**తుల**

బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. చేసే పనులలో ఇబ్బందులు ఉంటాయి. కొత్త పనులను ప్రారంభించడం మంచిదికాదు. గృహంలో జరిగే మార్పుల వల్ల ఆందోళన చెందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం**

ఇంతవరకు అనుభవించిన కష్టాలన్నీ క్రమేణ తొలగిపోతాయి. నూతనకార్యాలకు శ్రీకారం చుడతారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులతో కలిసి సరదాగా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. గొప్ప వ్యక్తిని కలుస్తారు.

**ధనుస్సు**

కొన్నిముఖ్యమైన పనులు వాయిదా వేసుకుంటారు. మానసిక చంచలంతో ఇబ్బంది పడతారు. సోమరితనం ఆవహిస్తుంది. పిల్లలపట్ల మిక్కిలి జాగ్రత్తవహిస్తారు. కొన్ని మంచి అవకాశాలను కోల్పోతారు. ఆర్థిక పరిస్థితిలో మార్పులుండవు.

**మకరం**


అనుకూల స్థానచలనం కలిగే అవకాశాలు ఉన్నాయి. గృహంలో మార్పును కోరుకుంటారు. ఇతరుల విమర్శలకు లోనవుతారు. స్థిరమైన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆకస్మిక ధనవ్యయం అయ్యే అవకాశం ఉంది. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది. రుణప్రయత్నాలు చేస్తారు.

**కుంభం**

ప్రయాణాల వల్ల లాభాన్ని పొందుతారు. స్థిరాస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఒక అద్భుత అవకాశాన్ని కోల్పోతారు. నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. తలచిన కార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. నూతన కార్యాలు వాయిదా వేసుకోకతప్పదు.

**మీనం**

నూతన వస్తు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో విశేషలాభాన్ని ఆర్జిస్తారు. మంచివారితో స్నేహం చేస్తారు. అంతటా సుఖమే లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. బంధు, మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవసరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

## సెకండ్ హ్యాండ్ కారు కొంటున్నారా?
# ముందు ఇవి చెక్ చేసుకోండి!



ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు దాని పరిస్థితిని తనిఖీ చేయండి. మీకు కారు సాంకేతిక అంశాల గురించి మంచి అవగాహన ఉంటే, మీరు పాత కారును క్షుణ్ణంగా తనిఖీ..

కొంతమంది కారును కొనుగోలు చేసే ముందు డ్రైవింగ్‌ను మెరుగుపరచడానికి సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేస్తారు. కొత్త కారు కొనేంత బడ్జెట్ లేకపోవడంతో కొందరు వాడిన కారును కూడా కొంటారు. భారతదేశంలో కొత్త కార్లతో పాటు యూజ్డ్ కార్ మార్కెట్ కూడా అభివృద్ధి చెందుతోంది. మీరు బ్రోకర్ సహాయంతో లేదా నేరుగా కారు యజమాని లేదా కంపెనీ నుండి ఉపయోగించిన కారును కొనుగోలు చేయవచ్చు. మీరు మంచి స్థితిలో ఉపయోగించిన కారు కోసం చూస్తున్నట్లయితే కారును కొనుగోలు చేసే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి. ఉపయోగించిన కారును కొనుగోలు చేసే ముందు దాని పరిస్థితిని తనిఖీ చేయండి. మీకు కారు సాంకేతిక అంశాల గురించి మంచి అవగాహన ఉంటే, మీరు పాత కారును క్షుణ్ణంగా తనిఖీ చేయవచ్చు. లేకపోతే మీరు మంచి, నమ్మకమైన మెకానిక్ సహాయం తీసుకోవచ్చు. బయటి నుండి పాత కారు అందంగా కనిపించవచ్చు. కానీ మంచి మెకానిక్ కారు చిన్న, పెద్ద లోపాలను బహిర్గతం చేయవచ్చు. కారు ఇంజిన్, గేర్‌బాక్స్ పరిస్థితి చాలా ముఖ్యం. ఇంజిన్ శబ్దం, ఆయిల్ లీక్‌లు, గేర్ షిఫ్టింగ్ సాఫీగా ఉందా అనే విషయాలను పరిశీలించడం చాలా ముఖ్యం. కారు బాడీ, రంగుపై శ్రద్ధ వహించండి. ఏదైనా అసాధారణ డెంట్‌లు, గీతలు, రంగు సమస్యలుంటే కారు రిపేర్ చేయబడి ఉండవచ్చు. పెయింట్ నాణ్యతను సరిగ్గా తనిఖీ చేయండి. అది పెయింట్ చేయబడిన కారు అయితే గతంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అలాగే కారులోని విడిభాగాలు అసలైనవా కాదా అనేది చూడాలి. రోజుల్లో చాలా మంది తమ కార్లలో సిఎన్‌జిని ఇంధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే ఇది కారు ఆర్సీలో నమోదై ఉండదు. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసేటప్పుడు అది పనిచేసే ఇంధనాన్ని ఆర్‌సిలో పేర్కొనాలని గుర్తుంచుకోండి. తద్వారా మీరు భవిష్యత్తులో సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. వాహనం సైలెన్సర్ నుండి వచ్చే పొగపై శ్రద్ధ వహించండి. సైలెన్సర్ నుండి నలుపు లేదా నీలం రంగు పొగ వస్తుంటే ఇంజిన్‌లో కొంత లోపం ఉండవచ్చు. ఇంజిన్‌లో ఆయిల్ లీకేజీ సమస్య కారణంగా పొగ రంగు నలుపు లేదా నీలం కావచ్చు. టెస్ట్ డ్రైవ్ సమయంలో మీతో పాటు పరిజ్ఞానం ఉన్న మెకానిక్‌ను తీసుకెళ్లడం మంచిది. సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసేటప్పుడు కారు హెడ్ లైట్, టెయిల్ లైట్, ఇండికేటర్, ఏసీని జాగ్రత్తగా చెక్ చేయండి. కొన్నిసార్లు ఈ విషయాలు భారీ ఖర్చులకు దారి తీయవచ్చు. అందుకే సెకండ్ హ్యాండ్ కారు కొనే ముందు ఛాసిస్ నంబర్ చెక్ చేసుకోండి. పేపర్‌పై రాసిన ఛాసిస్ నంబర్, కారుపై రాసిన ఛాసిస్ నంబర్‌తో సరిపోలుతుందని నిర్ధారించుకోండి. ఈ రెండింటికి వేర్వేరు నంబర్లు ఉంటే కారు కొనకండి. ఒకసారి కారు టెస్ట్ డ్రైవ్ చేయండి. సుమారు 20 నిమిషాల పాటు వివిధ వేగంతో కారును నడపండి. దాని సహాయంతో మీరు కారు పరిస్థితి, ఆకృతిని ఖచ్చితంగా అంచనా వేయగలుగుతారు.

## వ్యాపారం

# దేశంలో పేదలందరికీ పక్కా ఇళ్లు..
# పీఎంఏవై-యూ 2.0 లక్ష్యాలు ఇవే..!



ప్రజలకు అవసరమైన కనీస అవసరాల్లో ఇల్లు ఒకటి. సురక్షితంగా జీవించడంతో పాటు సమాజంలో గుర్తింపునకు, చిరునామాకు ఇల్లు కీలంగా ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగం విస్తరించిన నేపథ్యంలో అనేక ఇళ్లు, అపార్టుమెంట్లు అందుబాటులోకి వచ్చాయి. సంపన్నులు, ఎగువ మధ్యతరగతి ప్రజలు వీటిని కొనుగోలు చేస్తున్నారు. నిర్ణీత ఆదాయం ఉండడంతో సులభంగా ఈఎంఐలు చెల్లిస్తారు.

సమాజంలో పేదల పరిస్థితి వారికి భిన్నంగా ఉంటుంది. సంపాదించిన కూలి డబ్బులు తిండికే సరిపోతాయి. ఇక ఇల్లు కట్టుకోవడం వారికి తీరని కలగా మారుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి అండగా నిలుస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-యూ) అర్బన్ పథకం కింద ఇళ్ల ను మంజూరు చేస్తోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 88 లక్షలకు పైగా ఇళ్లను పేదలకు అందజేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి టఖాన్ సాహూ ఇటీవల రాజ్యసభలో ఇళ్ల విషయంపై వివరణ ఇచ్చారు. సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులు ఇచ్చారు. హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ద్వారా ఈ ఏదాడి నవంబర్ 18 వరకూ 1.18 కోట్ల ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిక ప్రాంతాలలో పేదలకు పక్కా ఇళ్లను అందించడానికి పీఎంఏవై-యూ కింద సాయం అందించామన్నారు. వరకూ ఈ ఇళ్లను మంజూరు చేశామన్నారు. అలాగే పీఎంఏవై-యూ అర్బన్ 2.0 పథకాన్ని ప్రారంభించినట్టు వెల్లడించారు. మంత్రి సాహూ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అందించిన ప్రాజెక్టు ప్రతిపాదనల ఆధారంగా హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది నవంబర్ వరకూ 118.64 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. వాటిలో 88.02 ఇళ్ల ను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మిగిలిన ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి. దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో పది మిలియన్ల ఇళ్లను నిర్మించటానికి కేంద్రం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ 1న పీఎంఏవై-యూ 2.0 (అందరికీ హౌసింగ్ ) అనే మిషన్ ను ప్రారంభించింది. ఈ పథకంలో నాలుగు రకాల పద్దతుల ద్వారా పేదలకు ఇళ్లను అందిస్తారు.

## క్రీడలు

# పింక్ బాల్ టెస్ట్ అంటే ఏంటి? అసలు ఎందుకు ఆడుతారు?



భారత్ ఆస్ట్రేలియా మధ్య డిసెంబర్ 6, 2024 నుండి పింక్ బాల్ టెస్ట్ జరగబోతుంది. ఈ మ్యాచ్ అడిలైడ్‌లో జరగనుంది. అయితే పింక్ బాల్ టెస్ట్ గురించి మీకు తెలియని కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు ఇదిగో..

నవంబర్ 2015లో అడిలైడ్‌లో తొలిసారిగా డే-నైట్, పింక్-బాల్ టెస్ట్ జరిగింది. పింక్-బాల్ టెస్టును డే/నైట్ క్రికెట్ , ఫ్లడ్‌లైట్ క్రికెట్ అని కూడా పిలుస్తారు.

మొదటి డే/నైట్ టెస్ట్ మ్యాచ్ ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మధ్య అడిలైడ్‌లో జరిగింది.

గులాబీని ఎంచుకోవడానికి ముందు ఆప్టిక్ పసుపు, నారింజతో సహా వివిధ రంగులను ప్రయత్నించారు. ఎక్కువ క్యాచ్‌లు పట్టే ఫీల్డర్‌లు మైదానంలో పసుపు, నారింజ రంగు బంతులను సులభంగా గుర్తించగలరు.

2015లో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి పింక్-బాల్ టెస్టులో స్మిత్ ఆస్ట్రేలియాకు నాయకత్వం వహించాడు. అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

బాల్ తయారీదారులు రబ్బరు, కార్క్, ఉన్ని నూలును ఉపయోగించి అన్ని క్రికెట్ బంతులను (ఎరుపు, గులాబీ, తెలుపు) తయారు చేస్తారు. 2000ల చివరలో టెస్ట్ మ్యాచ్ వీక్షకుల సంఖ్య తగ్గుతోందన్న ఆందోళనల తర్వాత టెస్టులను నిర్వహించాలనే ఆలోచన వచ్చింది.

# పింక్ బాల్ టెస్ట్‌కు ఎలాంటి పిచ్ వాడుతున్నారో తెలుసా..





డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య పింక్ బాల్ టెస్టు మ్యాచ్ జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత జట్టు 1-0తో ముందంజలో ఉంది. పింక్ బాల్ టెస్ట్‌లోనూ గెలిచి, సిరీస్‌లో ఆధిక్యం సాధించాలని కోరుకుంటోంది.: డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య పింక్ బాల్ టెస్టు మ్యాచ్ జరగనుంది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా అడిలైడ్‌లోనూ విజయం సాధించాలని కోరుకుంటోంది. బిడ్డ పుట్టడంతో తొలి టెస్టు ఆడలేకపోయిన కెప్టెన్ రోహిత్ శర్మకు సిరీస్ రెండో మ్యాచ్‌లో ఆడనున్నాడు. అయితే, పింక్ బాల్‌లో ఆస్ట్రేలియాను ఓడించడం భారత్‌కు అంత సులువు కాదు.

పింక్ బాల్ టెస్టు ఆస్ట్రేలియా బలంగా మారింది. ఇప్పటి వరకు ఆ జట్టు తన చరిత్రలో ఒకే ఒక్క పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయింది. చివరిసారిగా ఆస్ట్రేలియాలో పింక్ బాల్‌తో టెస్టు మ్యాచ్ ఆడిన భారత్ ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 36 పరుగులకే ఆలౌటైంది. అయితే, ఆ పర్యటనలో అద్భుతంగా పునరాగమనం చేసిన భారత్ 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకున్నారు. అడిలైడ్ పిచ్ మరోసారి స్పైసీగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ బిగ్ మ్యాచ్‌కు వేదికైన మైదానం నుంచి కొన్ని ప్రత్యేక ఫొటోలు బయటకు వచ్చాయి.

భారీ మ్యాచ్‌కు అడిలైడ్ పిచ్‌ను సిద్ధం చేసే పనులు జోరుగా సాగుతున్నాయి. బౌలర్లకు ఇక్కడ చాలా సహకారం లభిస్తుందని భావిస్తున్నారు. బౌలర్లు మంచి స్వింగ్ పొందుతారు. కాన్‌బెర్రాలో భారత బౌలర్లు కూడా మంచి స్వింగ్ పొందారు. ఇక్కడ కూడా స్వింగ్ పొందే అవకాశం ఉంది. రెండో టెస్టు నుంచి హేజిల్‌వుడ్ ఔట్.. ఈ పిచ్‌పై ఆస్ట్రేలియా భారీ స్కోరు చేయకుండా భారత బౌలర్లు అడ్డుకోగలరు. ఆస్ట్రేలియా స్టార్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కావడం భారత్‌కు శుభవార్త. ఈ మైదానంలో టీమిండియాను 36 పరుగులకే ఆలౌట్ చేసిన బౌలర్ హేజిల్‌వుడ్. ఈ మైదానం చదరపు సరిహద్దు ఇతర మైదానాల కంటే చాలా చిన్నదిగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో దీన్ని సద్వినియోగం చేసుకోవడంలో భారత బ్యాట్స్‌మెన్ రాణిస్తే.. ఆస్ట్రేలియాకు సవాల్ విసిరే అవకాశం ఉంది. అడిలైడ్ టెస్టుకు ముందు, కాన్‌బెర్రాలో ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో టీమ్ ఇండియా పింక్ బాల్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడింది. ఇందులో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. భారత్‌కు శుభవార్త ఏమిటంటే, శుభ్‌మన్ గిల్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. అతను ప్రాక్టీస్ మ్యాచ్‌లో యాభై కూడా చేశాడు. అయితే కాన్‌బెర్రాలో రోహిత్ శర్మ విఫలమయ్యాడు. కాగా, హర్షిత్ రాణా పింక్ బాల్‌తో నాలుగు వికెట్లు తీయగా, ఆకాశ్ దీప్ రెండు వికెట్లు తీశాడు.

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



**నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..**

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ.

కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియొల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది.

మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్-డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అలవాటుకు తోడు విపరీతంగా దుమ్ము, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగిం చడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్-స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది.

ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ.

ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి.

గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది.

అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.- శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు. కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ. టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివ ృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహాల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

# విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.

# ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?



సాధారణంగా మనిషి చనిపోయాక మ ృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మ ృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మ ృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మ ృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మ ృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మ ృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర ద ృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.